# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు


## సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..



2లో.. ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

- సోషల్ మీడియాలో ఒకరిపై ఒకరు ఆరోపణలు
- ఓటర్ల ఫోన్‌కు మెసేజ్‌లు, వీడియోలు, ఫోన్ కాల్స్‌తో ప్రచారాలు
- ఉదయం నుండే సర్వేలు
- ఎవరి వ్యూహాలు వారివే
- ఓటర్ల మచ్చికకై మందు, విందులు
- దగ్గర పడుతున్న ఎన్నికల సమయం
- నాలుగు రోజుల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు






2లో..

## హీటెక్కిన ప్రచారం

# ప్రచార హోరులో అభ్యర్థులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
పట్టబద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారి గెలుపు కోసం వ్యూహాలు పన్నుతూ ఎత్తుకు పై ఎత్తులో ప్రచారాలు నిర్వహించడంతో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం వేడెక్కింది. ఎమ్మెల్సీ ఎన్నికలు ఈనెల 27న పోలింగ్ ఉండడంతో నాలుగు రోజుల సమయం ఉండగా ప్రధాన పార్టీల అభ్యర్థులు పోటీ పడుతూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ ప్రచార హోరులో నిమగ్నమయ్యారు. పుట్టబోతుల ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఊటుకూరు నరేందర్ రెడ్డి, బిజెపి పార్టీ అభ్యర్థిగా చిన్నమైల్ అంజిరెడ్డి, బి ఎస్ పి పార్టీ తరపున ప్రసన్న హరికృష్ణ, స్వతంత్ర విద్యార్థిగా యాదగిరి శేఖర్ రావు, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుండి సర్దార్ రవీందర్ సింగ్ లతో పాటు మరికొందరు రిజిస్టర్ పార్టీల నుండి కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా మొత్తం పట్టభద్రుల అభ్యర్థులు 56 మంది పోటీ చేస్తున్నారు.

## పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు.. నిరుద్యోగ యువతకు మలుపు..



2లో..

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి.. రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ రియాజ్, ప్రణవ్‌ల పిలుపు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: పట్టభద్రుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నదని, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ వి నరేందర్ రెడ్డి గెలుపు నిరుద్యోగ యువతి, యువకుల భవిష్యత్తుకు మలుపుగా మారుతుందని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ రియాజ్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పిలుపునిచ్చారు. శనివారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ రియాజ్, ఒడితల ప్రణవ్‌లు..

2 లో..



## కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే

- కేటీఆర్ వ్యాఖ్యలపై సంజయ్ ఆగ్రహం
- ఈ రేసు స్కాంలో ఖచ్చితమైన ఆధారాలు ఉన్నా ఎందుకు అరెస్ట్ చేయడం లేదు
- కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీది
- ఎస్ఎల్ బీసీ ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగ్భ్రాంతి

కరీంనగర్,ప్రభాతవార్త: రేవంత్ రెడ్డికి బండి సంజయ్ రక్షణ కవచంగా నిలిచారని, వీరిద్దరూ ఆర్ఎస్ బ్రదర్సే నంటూ మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో స్పందించారు. శనివారం కరీంనగర్ లో మీడియాతో ఆయన మాట్లాడారు... కేటీఆర్ కు పనీపాట లేదన్నారు.ప్రజలెవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులే దొరకక ఎన్నికల బరి నుండి పారిపోయినోడు, కాంగ్రెస్ కు లోపాయికారీ సపోర్ట్ చేస్తున్నది మీరే అని తెలిపారు.అందుకే కాళేశ్వరంలో, ఫోన్ ట్యాపింగ్, బామ్మర్ది ఫాంహౌజ్ లో డ్రగ్స్ కేసు, ఫార్ములా ఈ రేసు స్కాంలో కచ్చితమైన ఆధారాలున్నా మిమ్ముల్ని ఎందుకు అరెస్ట్ చేయడం లేదన్నారు.నిజమైన కేఆర్ బ్రదర్స్ (కేటీఆర్, రేవంత్ రెడ్డి) అని విమర్శించారు.

# పట్టభద్రుల అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు.. నిరుద్యోగ యువతకు మలుపు..

మొదటి పేజి తరువాయి..

మాట్లాడుతూ నరేందర్ రెడ్డి గెలుపు, ఒక సామాన్యుడి గెలుపని, మరికొద్ది రోజుల్లో హుజురాబాద్ పట్టణానికి ఇంటిగ్రేటేడ్ రెసిడెన్షియల్ పాఠశాల రాబోతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తే.. బిజెపి వాటిని ప్రైవేటీకరణ చేస్తూ, నిర్వర్యం చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తూ, విద్యావ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తుందని రియాజ్, ప్రణవ్‌లు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ పరోక్షంగా బిఆర్ఎస్ పార్టీలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేపడుతున్నారని, సోషల్ మీడియా ప్రచారంలో బిజెపి పార్టీ టాప్‌లో ఉందని, వారి తప్పుడు ప్రచారాలను ఎక్కడికక్కడ అడ్డుకోవాలని కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. గడిచిన 1ఏళ్ల బిఆర్ఎస్, బిజెపి పాలనలో నిరుద్యోగ యువతి, యువకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఆనాడు 2014 ఎన్నికల సమయంలో యడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడి ప్రభుత్వం వారి 11ఏళ్ల పాలనలో రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వలేకపోయారని తీవ్రంగా ఒడితల ప్రణవ్ దుయ్యబట్టారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యడాది కాలంలోనే 55వేల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గతంలో ఉద్యోగుల జీతాల విషయంలో ఉద్యోగులను అష్టకష్టాలపాలు చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు 1వ తారీఖున జీతాలు అందిస్తున్న ఘనత దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. పట్టభద్రుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని ప్రణవ్ అన్నారు. బిజెపి పార్టీ కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని, రాష్ట్రం నుండి ఎనిమిది ఎంపిలు ఉన్న బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, బిఆర్ఎస్, బిజెపి పార్టీల లోపాయికారి ఒప్పందంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లో చీకటి ఒప్పందాలు కూదుర్చుకున్నారని ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఫీజు రియంబర్స్‌మెంట్ ద్వారా అనేక మంది పట్టభద్రులుగా మారారని ప్రణవ్ బాబు గుర్తు చేసారు. విద్యార్థులకు ట్యూషన్ చెప్పుకునే స్థాయి నుండి విద్యావేత్తగా ఎదిగిన నరేందర్ రెడ్డికి హుజురాబాద్ నియోజకవర్గం నుండి పట్టభద్రులు అధిక శాతంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని ఒడితల ప్రణవ్ బాబు పిలుపునిచ్చారు. పట్టభద్రుల సమస్యలపై అవగాహన ఉన్న నరేందర్ రెడ్డి రేపు గెలిచిన తర్వాత శాసనమండలిలో పట్టభద్రుల పక్షాన కొట్లాడుతారని ఆయన అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో గ్రాడ్యుయేట్ భవన్ నిర్మిస్తామని ఆయన తెలిపారు. రానున్న మూడు నెలల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించబోతుందని ఒడితల ప్రణవ్ బాబు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడూరి స్వామిరెడ్డి, కొలుగూరి కిరణ్, లంకదాసరి లావణ్య, పుల్ల రాధ, శ్రీనివాస్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, వందలాది మంది పట్టభద్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పై పోరాడుతున్న చరిత్ర బీజేపీదే





దోశలేసినట్లు ఫోజులిచ్చి సిరిసిల్లలో మహేందర్ రెడ్డికి దక్కాల్సిన టిక్కెట్ ను గుంజుకుని పోటీ చేసి నీ సొంత పార్టీ నాయకులనే మోసం చేసిన చరిత్ర నీదన్నారు. నువ్వు అవినీతి పరుడివే, రేవంత్ రెడ్డి అవినీతి పరులే అని తెలిపారు. కాంగ్రెస్ పై కొట్లాడేది బీజేపీ పార్టీ మాత్రమే అన్నారు. బిఆర్ యస్ పార్టీకి పోటీ చేయడానికి అభ్యర్థులే కరువయ్యారన్నారు. కేటీఆర్ అరెస్ట్ కాకుండా ఉండేందుకు కేసీఆర్ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దల వద్దకు పోయి డబ్బులు ఇచ్చి వస్తున్నడని ఆరోపించారు. కాంగ్రెస్ కు మీ పార్టీ ఏటీఎంలా మారిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన సవాల్ ను స్వీకరిస్తున్నాం, డేట్, టైం, వేదిక ఫిక్స్ చేయమని కోరుతున్నాని ఆన్నారు. బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎవరి పేరును ప్రతిపాదిస్తే, వారు సీఎంతో చర్చకు సిద్ధమన్నారు. 14 నెలల రేవంత్ రెడ్డి పాలనపైన, 10 ఏళ్ల కేసీఆర్ పైన, మోదీ పాలనపై ఎవరేం చేశారో? గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల వారీగా లెక్కలతో వివరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అంతేకాదు 6 గ్యారంటీలతో కాంగ్రెస్ చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, 15 శాతం కమీషన్ వివరాలపైనా బహిరంగ చర్చకు సిద్ధమన్నారు. సీఎంకు దమ్ముంటే చర్చ జరపాలన్నారు. ఎస్ఎల్ బీసీ సొరంగం పైకప్పు కూలిన దుర్ఘటనపట్ల కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన సాయం అందించాలన్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరారు.

మొదటి పేజి తరువాయి..

కేసీఆర్ లేకపోతే నిన్ను కుక్కలు కూడా దేకవు, కేసీఆర్ లేకపోతే నిన్ను రాళ్లతో కొడతారని తెలిపారు. అమెరికాలో చిప్పలు కడిగినోడివి, తెలంగాణ ఉద్యమం తీవ్ర స్థాయిలో జరుగుతుంటే ఇక్కడికి వచ్చి ఉద్యమం పేరు చెప్పి టిక్కెట్లు దండుకున్నోడి వని విమర్శించారు. నేను సామాన్య కార్యకర్తను, కింది స్థాయి నుండి ఉద్యమాలు చేసి లాఠీదెబ్బలు తిని జైళ్లకు పోయి ఈ స్థాయికి వచ్చిన అని తెలిపారు. కేసీఆర్ ఉద్యమకారుడిగా చలామణి అవుతుంటే ఇక్కడ

# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం..

రామగిరి ప్రభాతవార్త

సబ్బండ వర్గల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధరాబాబు అన్నారు. పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని సెంటినరీకాలనీ ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి పరిజ్ఞానంతో ఉన్న ఆల్ఫోర్స్ కళాశాలల కరస్పాండెంట్ అధికారులు, కార్మికులు బారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కొరారు. గత టీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో డిఎస్సీ, గ్రూప్1 పోస్టులు ఉసేత్తలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన సంవత్సరంలోనే న్యాయపరమైన చిక్కులను పూర్తి చేస్తు 56వెల ఉద్యోగాల ఖాళీల భర్తీ చేశామన్నారు. ముఖ్యంగా సింగరేణిలో చాల సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న క్లారికల్ ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల కోట్లు అప్పులు అదనంగా వాటికిసంబందించిన సంవత్సరానికి వడ్డీ రూ.67వెల కొట్లు చెల్లింపు చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతిని అంగీకరించినట్లే.....

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం ఎన్టిపిసిలో బూడిద అక్రమ రవాణాపై నిజనిర్ధారణకు ఎలక్ట్రానిక్ మీడియాతో బయలుదేరుటానికి సిద్ధమైన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరిని శనివారం అక్రమంగా అరెస్టు చేయించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ అవినీతిని అంగీకరించ్చిదని టీబీజీకెఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి, అధికార ప్రతినిధి పర్లపల్లి రవి పేర్కొన్నారు. బూడిద దందా ద్వారా కోట్లాది రూపాయలు చేతులు మారుతున్నాయని స్పష్టం చేశారు. అక్రమ అరెస్టులతో నిజాన్ని దాచిపెట్టలేరని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తీరును ప్రజలు గమనించాలని వారు విజ్ఞప్తి చేశారు. జైపూర్ పోలీస్ స్టేషన్ నుండి విడుదలై గోదావరిఖని చౌరాస్తాకు చేరుకున్న కౌశిక్ హరిని పరామర్శించిన అనంతరం నాయకులు మాట్లాడారు. వారి వెంట టిఆర్ఎస్ నాయకులు జే వి రాజు, కేశరం కాంట్రాక్ట్ సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసి శ్రీనివాస్, మద్దికుంట శంకర్, ఉప్పు కుమార్, గడాపురం కళ్యాణ్, మేకల శ్రీనివాస్,, కందుకూరి రాజు, బొడ్డు రమేష్, కండే స్వామి, పెద్దపల్లి నాగరాజు, రంగు ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# హీటెక్కిన ప్రచారం ప్రచార హోరులో అభ్యర్థులు

మొదటి పేజి తరువాయి..

అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులలో పి ఆర్ టి యు అధికారిక సంఘం తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి, పోటీ చేయగా బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్సీ అభ్యర్థిగా మల్కా కొమురయ్య పోటీ చేస్తున్నాడు అలాగే టిపిటిఎఫ్ యూటీఎఫ్ రెండు సంఘాల మద్దతుతో ఎమ్మెల్సీ అభ్యర్థిగా అశోక్ కుమార్ పోటీ చేయగా ఎస్టీయూ సంఘం ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్సీ రగోతం రెడ్డి పోటీ చేస్తున్నారు మొత్తం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులుగా 15 మంది పోటీలో ఉండగా అందులో మిగతావారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు.

కాగా ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి గెలుపు కోసం,, పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఓటర్ లిస్టు ఎన్నికల అధికారులు విడుదల చేసిన వెంటనే ఆ ఓటర్ లిస్ట్ ఆధారంగా అభ్యర్థులకు ఫోన్ మెసేజ్లు వాట్స్అప్ వీడియోలు ఫోన్ కాల్ చేస్తూ మద్దతు ఇవ్వాలని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు

నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో పట్టభద్రుల ఓట్లు 3 55,159 ఉండగా, టీచర్స్ ఓటర్లు మొత్తం 27088 ఉన్నారు. కాలం ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహిస్తుండడంతో నాలుగు రోజుల సమయం ఉంది. అంతేకాకుండా బుధవారం మహాశివరాత్రి ఉండడం తో అభ్యర్థులలో ఎన్నికల సమయం సమీపిస్తారు ఉండడంతో తర్జనభజన పడుతున్నారు.

దీంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు వారి వారి గెలుపుకై ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నారు.

ఓటర్ లిస్టులో ఆధారంగా ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, తమ పూర్వ విద్యార్థులు నరేందర్ రెడ్డి గెలుపుకై పట్టణ, గ్రామాలలో తిరుగుతూ ప్రచారాలు చేస్తున్నారు. అలాగే బిజెపి పార్టీ అభ్యర్థి అంజిరెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలతో మీటింగ్లు ఏర్పాటు చేసి ఓట్లు అభ్యర్థిస్తున్నారు, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణ తమకు సంబంధించిన కొందరు విద్యార్థులు ప్రచారాలు నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. పోలింగ్ తక్కువ సమయం ఉండడంతో కొందరు అభ్యర్థులు ఓటర్లను మచ్చిగా చేసుకోవడానికి మందులు విందులు ఏర్పాటు చేస్తూ మాకు ఓటు వేయాలని హామీలు తీసుకుంటున్నట్లు సమాచారం, ఈ విషయాన్ని తెలుసుకున్న మరో పార్టీ అభ్యర్థి పట్టణ గ్రామాలలో కుల సంఘాల వారీగా పిలిపించుకుంటూ మందు పార్టీలు తో పాటు విందు ఏర్పాటు చేసి తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తూ హామీలు తీసుకుంటున్నట్లు సమాచారం.

ఓటర్లు మాత్రం ఏ అభ్యర్థి పిలిచినా సమావేశాలకు పోవడంతో పాటు మందు విందులలో పాల్గొంటూ మీకే మద్దతు తెలుపుతామంటూ హామీలు ఇవ్వడంతో అభ్యర్థులు ఎవరి నమ్మాలో ఎవరి నమ్మకూడదో తజ్జనభజన పడుతున్నట్లు వాపోతున్నారు

విద్యాసంస్థల అధినేత యాదగిరి శేఖర్ రావు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ప్రచారాలు నిర్వహిస్తూ తమకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు, అంతేకాకుండా స్వతంత్ర అభ్యర్థులు సోషల్ మీడియాను వాడుకుంటూ పోస్టులు పెడుతూ తమను గెలిపిస్తే ప్రతి సమస్య పరిష్కరిస్తాము మీ వెంటే ఉంటాము అంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

పట్టభద్రుల ఓటర్లు సంబంధించి వారి ఫోన్ నెంబర్లు అడ్రస్ లు మొత్తం ఉండడంతో అభ్యర్థులు ఓటర్లకు పొద్దున్నుండి సాయంత్రం వరకు అనేక మార్లు మెసేజ్లు ఫోన్ కాల్స్ చేస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కొందరు అభ్యర్థుల సంబంధించిన వ్యక్తులు పట్టణాలు గ్రామాలు తిరుగుతూ సర్వేలు చేస్తూ ఎవరికీ ఎంత పర్సంటేజీ అనుకూలంగా వ్యతిరేకంగా ఉన్నది అంటూ సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు

అలాగే ఉపాధ్యాయ అభ్యర్థులు పి ఆర్ టి యు అధికారిక సంఘం తరఫున ఎమ్మెల్సీ అభ్యర్థిగా వంగ మహేందర్ రెడ్డి పోటీ చేయగా పిఆర్టి సంఘానికి 25 సంఘాలు మద్దతు ఇస్తున్నాయి కాగా రాష్ట్రంలో లక్షకుపైగా ఉపాధ్యాయులు ఉండగా ఈ పిఆర్టి యు సంఘంలోనే 79 వేల మంది టీచర్లు ఉన్నట్లు సమాచారం. కాగా వంగ మహేందర్ రెడ్డి 25 సంవత్సరాలుగా టీచర్ గా పని చేసి విఎంఆర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి, విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు టై బెల్టులు స్కూళ్లలో ప్యూరిఫైయర్ ప్లాంట్లను ఏర్పాటు చేసినట్లు సమాచారం. అలాగే బిజెపి తరఫున పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య కార్పొరేట్ స్కూల్ నిర్వహిస్తూ ఉన్నారు. మల్కా కొమురయ్య గెలుపు కోసం బిజెపి కార్యకర్తలు ప్రచారాలు నిర్వహిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. టి పి టి ఎఫ్ యు టి ఎఫ్ సంఘం తరఫున పోటీ చేస్తున్న అశోక్ కుమార్ పలువురు మద్దతు కోరుతూ తమకు ఓట్లు వేయాలని టీచర్లను అభ్యర్థిస్తున్నారు, అలాగే ఎస్టియు సంఘం తరఫున పోటీ చేస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ అభ్యర్థి రఘోతం రెడ్డి సంఘ నాయకులతో కలిసి తమను గాలి గెలిపిస్తే ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తానని ఓట్లు అభ్యర్థిస్తున్నారు. అలాగే మిగతా ఉపాధ్యాయ స్వతంత్ర అభ్యర్థులు తమకు అవకాశం ఇవ్వాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరిస్తామని మీ వెంటే ఉంటామని ప్రచారాలు నిర్వహిస్తూ సోషల్ మీడియాను అత్యధికంగా వాడుకుంటున్నారు.

ఏది ఏమైనా ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు ప్రచారాలు నిర్వహిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇస్తూ సభలు సమావేశాలు పెడుతూ ఒకరు కన్నా ఒకరు వ్యూహాలు రచిస్తూ ఓట్లను ఓటు వేయాలని అభ్యర్థిస్తుండగా పోలింగ్ సమయం దగ్గర పడడం మహాశివరాత్రి పండుగ రావడం తో అభ్యర్థులు ఓటర్లను మచ్చికి చేసుకోవడానికి రాత్రింబవళ్లు ప్రచారాలు నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు అభ్యర్థులు ఓటర్ల వద్దకెళ్లి ఓట్లు అభ్యర్థిస్తుండగా మీకే ఓటు వేస్తామని ఓటర్లు తెలుపగా అసలు ఈ ఓటర్లు ఎవరికి ఓటు వేస్తారు నని అభ్యర్థులు మల్ల గుల్లలు పడుతూ తర్జనభజన చెందుతున్నారు.

# ప్రతి విద్యార్థి కష్టపడి చదివితేనే ఉన్నత అవకాశాలు

**- విద్యార్థులు ఎంచుకున్న రంగాన్ని తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి**

**- ఉత్తమ విద్యార్థులకు గోల్డ్ మేడ ప్రతిభా పుష్కరాలు**

**- హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





ప్రతి విద్యార్థి చిన్ననాటి నుండి కష్టపడి చదివితేనే ఉన్నత అవకాశాలు లభిస్తాయి అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ పేర్కొన్నారు కాసుగంటి కుటుంబం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన శ్రీ కాసుగంటి నారాయణ రావు ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ చేతులమీదుగా నగదు పురస్కారాలు అందజేత శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల క్రీడా సాంస్కృతిక దినోత్సవమును పురస్కరించుకుని కాసుగంటి కుటుంబం ఆధ్వర్యంలో శనివారం ప్రధాన గ్రూప్ లలో ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులకు సుమారు 2.50 లక్షల విలువ గల నగదు పురస్కారాలు అందజేసే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ. అశోక్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్, కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్, ఇంటర్మీడియట్ జిల్లా విద్యా అధికారి నారాయణ, కళాశాల పూర్వ విద్యార్థి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ ప్రభుత్వ కళాశాలల ప్రిన్సిపాల్ లు, ఎన్ సి సి కళాశాల అధికారి రాజు, అధ్యాపక బృందం, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంకు విచ్చేసిన జస్టిస్ పుల్ల కార్తీక్ కు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ మాట్లాడుతూ, ఈ కళాశాల పూర్వ విద్యార్థిగా తాను ఈ కార్యక్రంలో పాల్గొనడం అదృష్టమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో స్ఫూర్తినిస్తాయనీ, విద్యాభివృద్ధికి సహకరిస్తున్న కాసుగంటి కుటుంబానికి, నిర్వహిస్తున్న లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రతీ విద్యార్థి కష్టపడి చదివితేనే వృద్ధిలోకి రాగలరన్నారు. అలాగే తాను ఈ స్థాయికి రాగలిగానంటే అది అధ్యపాక బృందం కృషి అన్నారు. కాసుగంటి కుటుంబం అందిస్తున్న స్ఫూర్తితో తాను సైతం వచ్చే సంవత్సరం నుండి ఎస్ కే ఎన్ ఆర్ జూనియర్, డిగ్రీ కళాశాలల ఉత్తమ విద్యార్థులకు తన తల్లితండ్రుల పేరిట గోల్డ్ మెడల్ ప్రధానం చేస్తానని ప్రకటించారు. కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, జగిత్యాల ప్రాంతంలో విద్యభివృద్ధికోసం పాటుపడడమే తమ కుటుంబం ప్రధాన ధ్యేయమన్నారు. కళాశాల అభివృద్ధికోసం తమ తాత గారైన కాసుగంటి నారాయణ రావు అందించిన సుమారు 32 ఎకరాల భూమి కాపాడడంతో పాటుగా అక్రమణకు గురికాకుండా కాపాడదంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం అందిస్తున్న సహకారం పట్ల ధన్యవాదాలు తెలిపారు. కాసుగంటి కుటుంబం గత 8 సంవత్సరాలకు పైగా విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహం వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రతీ విద్యార్థిలో చదువుతో పాటుగా, సామాజిక దృక్పథం అలవార్చుకోవాలని, ఈ పురస్కారాలకు సార్థకత తేవాలన్నారు. అలాగే, శ్రీ కాసుగంటి కుటుంబం అందించే నగదు పురస్కారాలను ఎస్ కే ఎన్ ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులకు సైతం వచ్చే సంవత్సరంనుండి అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన కళాశాల విద్యార్థులకు కాసుగంటి కుటుంబం అందజేసే నగదు పురస్కారాలలో ప్రతి విద్యార్థికి రూ. 40 వేల రూ. ల నగదు పురస్కారంతోపాటుగా మరో నలుగురు విద్యార్థులకు సైతం నగదు పురస్కారంలనుహైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్, కాసుగంటి కుటుంబం ప్రతినిధి, వకీల్ కాసుగంటి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.

## రాజకీయాలు కాదు రైతు ప్రయోజనాలపై ద్రుష్టి సారించండి

డీ4 కెనాల్ పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

కొడిమ్యాల, ప్రభాతవార్త:





కొడిమ్యాల మండలం శ్రీరాములపల్లి గ్రామంలో స్థానిక రైతులతో కలసి ఎండిన పంట పొలాలను శనివారం రోజున చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ పరిశీలించారు. ఎండిపోతున్న పంటలను రైతులు కాపాడుకునేందుకు వెంటనే సాగునీరు అందించాలని ఆయన అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలో యాసంగి పంటలు చేతికొచ్చేందుకు అన్నదాతలు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. గత పదేళ్ల భారాస ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం సరిపడా సాగునీటిని అందుబాటులో ఉంచిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని, కర్షకులు కొత్త బోర్లు వేయిస్తూ అప్పుల పాలవుతున్నారని రవి శంకర్ అన్నారు. వ్యవసాయ బావుల్లో పూడికతీత పనుల్లో నిమగ్నమయ్యారని అన్నారు. తక్షణమే ఎల్లంపల్లి రిజర్వాయర్ ద్వారా చొప్పదండి నియోజకవర్గంలో నీళ్లను విడుదల చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వాస్తవాలు గ్రహించి రాజకీయాలు కాకుండా రైతుల ప్రయోజనాలపై ద్రుష్టి సారించాలని..లేని పక్షంలో బిఆర్ఎస్ రైతుల పక్షాన పోరాటం చేస్తామని ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి ఓటేయాలని ప్రచారం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న మెదక్, అదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు నాలుగో వార్డులో శనివారం ఇంటింటికి తిరుగుతూ పట్టబధ్రులను కలుస్తూ ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు.

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మంద కనకయ్య బాలలక్ష్మి కూతురు అనూష అరవింద్ ల వివాహానికి శనివారం బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తిరుపతి రెడ్డి టేకు మంచాలు వితరణ చేశారు . పది వేల రూపాయల విలువ గల మంచాలు అందించారు . పేద ప్రజలకు తోచిన సాయం అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాయకులు అనగోని యాదగిరి గౌడ్, పున్ని లింగం, అనగోని అవినాష్, కడగండ్ల తిరుపతి , మంద రాములు, మంద అనిల్, ఎద్దు రామస్వామి, గజ్జల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు .



## నేరాలు-దారుణాలు

### అక్రమంగా తరలిస్తున్న 15.904 కేజీల గంజాయి పట్టివేత

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



విక్రయించేందుకు రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి తీసుకు వస్తున్న 15.904 కేజీల గంజాయిని రామగుండం పోలీసులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటకు చెందిన ఓ వ్యక్తి వైజాగ్ నుండి రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయించేందుకు వస్తున్నాడనే సమాచారం మేరకు రామగుండం ఎస్ఐ సంధ్య రాణి తన సిబ్బందితో కలిసి రైల్వే స్టేషన్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో రామగుండం రైల్వేస్టేషన్‌లో పోలీసులను చూసి అనుమానస్పదంగా ఓ వ్యక్తి లగేజీ బ్యాగులతో నడుచుకుంటూ వేగంగా వెళ్తుడటంతో అనుమానం వచ్చి బ్యాగులను సోదా చేయడంతో అందులో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, శామీర్ పేట మండల పరిధిలోని అతిరాజ్ పల్లి గ్రామానికి చెందిన తీగుళ్ల రామకృష్ణగా తెలుసుకొని, రెండు లగేజీ బ్యాగులలో గంజాయితో ఎవరికీ అనుమానం రాకుండా వైజాగ్ నుండి ఏపీ ఎక్స్ ప్రెస్ రైలులో దిగినట్లు తెలిపాడని, రెండు బ్యాగులలో 15.904 కేజీల గంజాయి లభ్యమైనట్లు దాని విలువ రూ. 7,95,200 ఉంటుందని తెలిపారు. రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్‌కి ఎస్ఐగా సమాచారం అందించి, గంజాయిని సీజ్ చేసి, తీగుళ్ల రామకృష్ణపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా గంజాయి రవాణా, విక్రయాలతోపాటు ఎంతమంది సరఫరా చేస్తున్నారనే విషయాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. గంజాయిని పట్టుకున్న రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, పోలీసు సిబ్బంది సంపత్, నరేష్, బాణయ్యలను రామగుండం సిపి ఎం.శ్రీనివాస్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్‌లు అభినందించారు.

### పురుగుల మందు సేవించి ఆత్మహత్య

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్న రాజయ్య (45) పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు. రాజయ్య కూలీ పని చేసుకుంటూ వచ్చిన డబ్బులతో మద్యం సేవించే వాడని, మద్యం మత్తులో ఆయన భార్య నర్సమ్మతో తరుచూ గొడవ పడుతుండే వాడని తెలిపారు. అతని కుమారుడు రత్న సతీష్ డ్రైవర్‌గా కొనసాగుతున్నాడని, భార్య నర్సమ్మ కూడా కూలీ పనులు చేస్తుందని తెలిపారు. శనివారం రోజూ వారిలాగే వారిద్దరూ పనుల కోసం ఇంటి నుంచి వెళ్లారని పేర్కొన్నారు. తిరిగి పనులు ముగించుకొని సతీష్ ఇంటికి వచ్చి చూడగా, రాజయ్య కింద పడిపోయి ఉన్నాడని, పక్కనే మద్యం గ్లాసు ఉందని, నోటి నుంచి పురుగుల మందు వాసన రావడంతో హుటాహుటిన ముత్తారం పిహెచ్‌సికి తరలించినట్లు తెలిపారు. పరీక్షించిన డ్యూటీ డాక్టర్ అప్పటికే రాజయ్య మృతి చెందాడని తెలిపారని, ఈ మేరకు మృతుని కుమారుడు సతీష్ ఇచ్చిన ఫిర్యాదుతో మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపతి నరేష్ తెలిపారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చిరస్మరణీయం

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**కథలాపూర్ (ఫిబ్రవరి 23 ప్రభాతవార్త):**



బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ సేవలు చిరస్మరణీయం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు శనివారం కథలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా గిరిజనులతో కలిసి సరదాగ నృత్యాలు చేశారు... ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరికీ సంతు సేవాలాల్ 286 జయంతి శుభాకాంక్షలు తెలిపారు..గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో త్యాగాలు చేసిన సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రతి ఏడ నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు..ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వం తరపున సంతు సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.. మహనీయుడు 286 సంవత్సరాల క్రితం జన్మించి గిరిజనులకు ఒక ఆరాధ్య దైవంగా మారారని,వారు చెప్పిన విధంగా మంచిని స్వీకరించి చెడును విడిచిపెట్టాలన్నారు.. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి ప్రభుత్వం ముందు ఉంటుందని, సంత్ సేవాలాల్ మహారాజ్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చెప్పినట్లుగా అనుసరిస్తూ ప్రజా ప్రభుత్వంలో గంజాయి రహిత రాష్ట్రంగా మారడానికి కృషి చేస్తుందన్నారు.. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుండ్ర నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చెదలు సత్యనారాయణ దేవుయాదవ్ మల్లేష్ యాదవ్ శ్రీహరి భూమారెడ్డి పులిహరి ప్రసాద్ తిరుపతి నాయక్ ప్రకాష్ నాయక్ రవి నాయక్ శ్రీనివాస్ నాయక్ విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు కీలక పాత్ర వహించాలి

**ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కోరుట్ల, ప్రభాతవార్త:**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీలక పాత్ర వహించాలని కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు లు అన్నారు. పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు నిరంతరాయం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎంత వ్యత్యాసం ఉందో ప్రజలే గమనించాలను, ఉద్యోగస్తులు ఉద్యోగాలు చేయడమే కానీ ప్రమోషన్లు ఉండేది కావని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాడు 6500 కోట్ల అప్పులు ఉన్నప్పటికీ కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మొదటి తేదీనే జీతాలు అందిస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కమిట్మెంట్తో ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారని, కమిట్మెంట్ ఉన్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. మేధావులు, విద్యావంతులు ఆలోచించాలని నరేందర్ రెడ్డి ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలువంచుకుంటారన్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీలో సుమారు 3900 ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి పడే విధంగా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కృషి చేయాలని కోరారు. నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కావున నాయకులు కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. అనంతరం వేణు యాదవ్ మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నిక ప్రతిష్టాత్మకమైనదని బీఆర్ఎస్ అభ్యర్థి నిల్పకుండా బిజెపికి సపోర్ట్ చేస్తుందన్నారు. నరేందర్ రెడ్డి మంచి విద్యావేత్త ఎంతోమందికి విద్యను అందించి వేల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించిన నాయకుడన్నారు. ఈ సమావేశంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత , జిల్లా ఉపాధ్యక్షురాలు సోగ్రాబి ఎంబేరి సత్యనారాయణ చిటి మెల్లి రంజిత్ గుప్తా మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబెరి నాగభూషణం సంఘ లింగం చిట్యాల లక్ష్మీనారాయణ ఎద్ద రమేష్ పసుల కృష్ణ ప్రసాద్ సదుల వెంకటస్వామి రిజ్వాన్ తెడ్డు విజయ్ పాషా చంద్రశేఖర్ అజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# శివార్చనతో ముక్తి తథ్యం

**శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గరెపెల్లి మహేశ్వరశర్మ**

**కోరుట్ల, ప్రభాతవార్త:**

భక్తిశ్రద్ధలతో శివుని అర్చన చేస్తే ముక్తి తథ్యమని శృంగేరి శారదా పీఠ ఆస్థాన పౌరాణికులు డాక్టర్ గరెపెల్లి మహేశ్వరశర్మ పేర్కొన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో కోరుట్ల వాసవి కళ్యాణ భవనంలో జరుగుతున్న శ్రీలింగ మహాపురాణ సప్తాహంలో భాగంగా శనివారం 4వ రోజు ప్రవచనం కొనసాగింది. ఈ సందర్భంగా శర్మగారు మాట్లాడుతూ కేవలం మానవులే కాదు, సృష్టిలోని జంతుజాలం కూడా ఆ శివున్ని పూజించి తరించాయన్నారు. దానికి నిదర్శనమే శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రమని, శ్రీ అంటే సాలె పురుగు, కాల అంటే సర్పము, హస్తి అంటే ఏనుగు, ఈ మూడు జీవాలు శివుని పూజించి అనుగ్రహం పొందిన క్షేత్రమే శ్రీకాళహస్తి అన్నారు. బ్రహ్మాది దేవతల సృష్టికి మూలం శివతత్వమే అని, సాక్షాత్ విష్ణుమూర్తి కూడా ఎన్నో అవతారాల్లో శివార్చనతో శక్తి పొందారన్నది వేదవచనం అని వివరించారు. తదేకమైన దీక్షతో, భక్తిశ్రద్ధలతో పూజిస్తే, అనంతమైన అనుగ్రహాన్నిచ్చే ఖిలింగ రూపమేఖి శివతత్వమని మహేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి అధ్యక్షులు మంచాల జగన్, ప్రధాన కార్యదర్శి బట్టు హరికృష్ణ, కోశాధికారి రేగుంట రాజారాం, పురాణ కమిటీ చైర్మన్ పడిగెల శ్రీనివాస్, కన్వీనర్ మోటూరి రాజు, నాయిబ్రాహ్మణ సంఘ అధ్యక్ష కార్యదర్శులు, ముత్యాల నాగరాజు కోరుట్ల సాయిబాబు, నిర్వాహకులు నీలి కాశీనాథ్, వొటారి చిన్న రాజన్న, మంచాల రాజలింగం, రాచకొండ దేవ భూమయ్య, పొద్దుటూరి జలంధర్, రుద్ర సుధాకర్, శక్కరి అశోక్, కూరగాయల శ్రీహరి, వనపర్తి చంద్రం, పల్లెర్ల మహేందర్, శ్రీనివాస్, మహేష్, రమేష్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**జూలపల్లి,ప్రభాతవార్త:**

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా బీజేపీ నేతల ప్రచారం పెద్దపల్లి నియోజకవర్గం జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శనివారం రోజున బీజేపీ మండల అధ్యక్షులు కొప్పుల మహేష్,పొన్నం వెంకటేష్,బండారి శ్రీకాంత్,గణవేణి అజయ్,కొత్త మహేష్,కత్తెర్ల సంపత్,నవీన్,అనిల్ పట్టభద్రుల ఇళ్లకు నేరుగా వెళ్లి గ్రాడ్యుయేట్ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డి చిన్నమైల్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది.

# కోరుట్ల వార్త



## లంకరామేశ్వర స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

**కథలాపూర్ ఫిబ్రవరి 23 ప్రభాతవార్త:**

కథలాపూర్ మండలంలోని పోతారం లంక రామేశ్వర స్వామి మహాశివరాత్రి జాతర పోస్టర్లు శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ మహా శివరాత్రి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఆ శివుని కృపకు పాత్రులు కాగలరని కోరారు ఉదయత్పూర్వం నుండి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయని అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు తొట్ల అంజయ్య మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్ పులి హరిప్రసాద్ బత్తుల చంద్రశేఖర్ గంగ మల్లయ్య పూజారి మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## నేటి సమాజానికి ఆదర్శ పురుషుడు సంత్ సేవాలాల్

**బి.ఆర్.ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహా రావు**

**కథలాపూర్ (ఫిబ్రవరి 23 ప్రభాతవార్త):**



బంజారాల ఆదర్శ దైవమైన సంత్ సేవాలాల్ నేటి సమాజానికి ఆదర్శ పురుషుడని వేములవాడ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు 286వ జయంతి ఉత్సవాల సందర్భంగా సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు కాగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ ఆశయాలకు అనుగుణంగా గత బి.ఆర్.ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఖీమా తండాలో మా రాజ్యంఖీ అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను నెరవేర్చి, గ్రామ పరిపాలనలో బంజార లను భాగస్వామ్యం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ధరావత్ ప్రకాష్ నాయక్, ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, కమిటీ సభ్యులు లక్ష్మి నాయక్,దేవదాస్ నాయక్,నరేష్ నాయక్ మరియు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం భూమారెడ్డి మాజీ ఎంపిటిసి మామిడిపల్లి రవి, మాజీ వైస్ ఎంపీపీ కిరణ్ రావు,దేవేందర్ రెడ్డి సాయిరెడ్డి,వెంకటేశ్వర్ రావు, సాగర్ రావు, కిరణ్, రవీందర్,సాయన్న, మహేందర్, గంగాధర్, లింబాద్రి తదితరుల పాల్గొన్నారు

## మౌలానా అబ్దుల్ కలా ఆజాద్ వర్ధంతి వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



మన దేశ మొదటి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర పోరాట యోధులు మాజీ ఏఐసీసీ అధ్యక్షులు మౌలానా అబు కాలం ఆజాద్ వర్ధంతి వేడుకలను పట్టణంలోని జువ్వాడి భవన్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఎం ఏ నయిం ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఏలేటి మహిపాల్ రెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత,జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సోగ్రబి,జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు వసీం, నజిబొద్దీన్, చితిమేల్లి రంజిత్ గుప్త, తెడ్డు విజయ్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కన్నవారిని విస్మరించే కారుణ్య ఉద్యోగులు జాగ్రత్త

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త : కన్న తల్లి,దండ్రులను పోషించక నిరాధరిస్తున్న అనారోగ్య కారుణ్య నియామక పథకం కింద నియామకమైన కారుణ్య నియామక ఉద్యోగులైన కొడుకులు ,కూతుర్లు అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ ప్రకారం సస్పెన్షన్ లేదా ఆ ఉద్యోగం నుంచి తొలగించ బడుతారని తెలంగాణ అల్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ హితవు చెప్పారు..శనివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం లో జిల్లాలోని కథలాపూర్, జగిత్యాల మండలాలకు చెందిన ఇద్దరు అనారోగ్య కారుణ్య నియామక ఉద్యోగులు వారి తల్లిదండ్రులను పోషించక పోవడంతో ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై ఆ ఉద్యోగులను పిలిపించిన హరి అశోక్ కుమార్ సీనియర్ సిటిజేన్స్ అసోసియేషన్ కౌన్సిలింగ్ కేంద్రంలో కౌన్సిలింగ్ నిర్వహించారు. వారికి అనారోగ్య కారుణ్య నియామక పథకం రూల్స్ పై, వయోవృద్ధుల చట్టంపై అవగాహన కల్పించారు. కౌన్సిలింగ్ కు స్పందించిన ఆ ఉద్యోగులు స్టాంపు పేపర్ పై తమ తల్లిదండ్రులను ఏ లోటు లేకుండా చూసుకుంటామని ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆ తల్లిదండ్రులు హరి అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కౌన్సిలింగ్ లో సీనియర్ సిటిజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కౌన్సిలింగ్ ప్రతినిధులు పబ్బా శివానందం, జీ.రాజ్ మోహన్,వెల్ముల ప్రకాష్ రావు,పి. హన్మంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

# తక్షణమే యూరియా అందుబాటులోకి తీసుకు రావాలి

**యూరియా కొరత తీర్చాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన మోరపల్లి రైతులు**



జగిత్యాల రూరల్ ప్రభాత వార్త: జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో శనివారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా యూరియా కొరత తో ఇబ్బందులు పడుతున్నామని వరి పొట్ట దశలో ఉందని యూరియా అందుబాటులో లేకపోవడం తో పడిగాపులుగాస్తున్నామని ఆవేదన వ్యక్తపరుస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని కోరారు వెంటనే వ్యవసాయ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రఘునందన్ రావు తో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు వరి సాగు ఎక్కువగా అంచనా వేయగా వరి సాగు తగ్గి మొక్కజొన్న సాగు పెరగడం తో యూరియా కొరత ఏర్పడినట్లు తెలిపారు జగిత్యాల జిల్లా లో వరి సాగు చేసే రైతులు సుమారు 30 శాతం మంది మొక్కజొన్న సాగు చేయడంతో యూరియా కొరత ఏర్పడిందని అన్నారు జగిత్యాలలో యూరియా నిల్వ చేసేందుకు గో డౌన్లు సైతం అందుబాటులో ఉన్నాయనిబివరి పొలాలు పంటలు పొట్టదశలో ఉండడంతో పాటు మొక్కజొన్నకు యూరియా అధిక వినియోగం చేయాల్సి రావడంతో సకాలంలో యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతు న్నారని తక్షణమే రైతులకు యూరియా అందు బాటులోకి తీసుకురావాలని కోరగా రఘునందన్ రావు సానుకూలంగా స్పందించారు

# మహిళలకు ఆరోగ్యం.. పౌష్టికాహారం పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలి

ఎంపిడిఓ రమాదేవి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త :






జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో శనివారం రోజున యం.పి.డి.ఓ. రమాదేవి ఐకేపీ వి.ఓ.ఏ.లకు ఆరోగ్యంపౌష్టికాహారం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు గ్రామీణ మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి కావలసిన పౌష్టికాహారం ఎలా పొందాలి,వాటిని ఏ విదంగా ఉపయోగించాలి అనే అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని అన్నారు ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల వారు తీసుకునే ఆహారం అలవాట్లు శుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామాల్లో వి.ఓ.ఏ.లు గ్రామ సమాఖ్య సభ్యులు ఆయా మహిళ సంఘాలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు కల్లెడ ఐ.సి.డి.ఎస్. సూపర్ వైజర్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ అంగడివాడి కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలకు బాలింతలకు పిల్లలకు అందించే సమతుల్య ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని తద్వారా అందరు ఆరోగ్యంగా ఉండాలన్నారు కల్లెడ పి.హెచ్.సి. ఏ.ఎన్.ఎం. లు శ్రీశైల శైలజ లు మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ద్వారా క్రమం తప్పకుండా గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు, పిల్లలకు టీకాలు,మందులు ఇవ్వడం జరుగుతుందని గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు ఎపియం వి.గంగాధర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఆదేశాల మేరకు హెచ్.డి.కార్యక్రమాల పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆకారంలో వివిధ కూరగాయలు ఆహార పదార్థాలను ఉంచి వాటి గూర్చి ప్రత్యేక అవగాహన కల్పించి,బెల్లం,పల్లి పట్టీలు, తీపి పంపిణీ చేశారు ఇట్టి సమావేశంలో ఎంపిడిఓ రమాదేవి కల్లెడ క్లస్టర్ ఐ సి.డి.ఎస్. సూపర్ వైజర్ శ్రీలక్ష్మి,ఎపియం వి.గంగాధర్ కల్లెడ పి.హెచ్.సి. ఏ.ఎన్. ఎం.లు శ్రీశైల, శైలజ, సి.సి.లు గంగారాం శ్రీనివాస్ రవీందర్ మరియు స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ రాణి సిబ్బంది పద్మ సురేందర్ అశోక్ రూరల్ అర్బన్ మండలాల వి.ఓ.ఏ.లు తదితరులు హాజరయ్యారు.

# బీర్పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా సాంస్కృతిక దినోత్సవం

**-బాలికల విద్యను ప్రోత్సహించుటకు మలబార్ గోల్డ్ వారి విరాళం అందజేత**



ప్రభాతవార్త బీర్పూర్: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం రోజు క్రీడా సాంస్కృతిక దినోత్సవ వేడుకలు మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకై వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. క్రీడా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడలు నిర్వహించి క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ధర్మపురి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శైలజ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం నిర్వహించారని కార్యక్రమం నిర్వహించమని క్రీడాంశంలో గొల్లిపొందిన విద్యార్థులకు బహుమతులను స్థానిక యువకుడు బీర్నేని శ్రీనివాస్ వారి తండ్రి నారాయణ స్మారకార్థం విరాళంగా అందజేసినట్టు ప్రిన్సిపాల్ తెలిపారు .ఇదే కార్యక్రమంలో మలబార్ గోల్డ్ వారు బాలిక విద్యను ప్రోత్సహించుట కొరకై కళాశాలలో చదువుతున్న 28 మంది విద్యార్థినులకు స్కాలర్షిప్ అందజేసారని వారి ప్రతినిధులుగా శ్రీ సంజయ్ , విక్కీ , పాల్గొని అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ,అధ్యాపకులు, బోధ నేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త



# శ్రీ చైతన్య లో ఘనంగ పాదపూజోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు విద్యార్థులు పాదపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏజీఎం ఎం రాజు మాట్లాడుతూ పిల్లల యొక్క ప్రేమ అనురాగాలు మరియు తల్లిదండ్రుల యొక్క బాధ్యత మన సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలు అలవర్చుకోవాలని అన్నారు. ప్రిన్సిపల్ సచిన్ మాట్లాడుతూ కుటుంబ విలువల గురించి పిల్లలకు వివరించారు.అనంతరం విద్యార్థుల యొక్క తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అలాగే విద్యార్థులు తమ యొక్క తల్లిదండ్రులకు పాదపూజోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ నాగరాజు, ప్రిన్సిపల్ సచిన్.డీన్ శ్రీనివాస్ బిడారి ,ఐ పి ఎల్ ఇంచార్జి కిరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సహాయం నిమిత్తం అండగా ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ భరోసా

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామానికి చెందిన బొంతల జలంధర్ కాలేయ సమస్య తో బాధపడుతూ హైదరాబాద్ లో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా విషయం తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జలంధర్ ను పరామర్శించి సంబంధిత వైద్యులను ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని వైద్య సహాయం నిమిత్తం అండగా ఉంటానని కుటుంబానికి భరోసా ఇవ్వడం జరిగింది.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల, మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థులకు జగిత్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానాలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో భాగంగా ఉచితంగా కంటి పరీక్షలు చేస్తుందని, అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు మందులు ఉచితంగా అందచేస్తుందని ప్రభుత్వం అందించే ఉచిత కంటి పరీక్షలు వైద్యాన్ని విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. 20 మంది విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాలనుండి జిల్లా ప్రధాన దవాఖానకు ఆర్ బి ఎస్ కే వాహనం లో తీసికెళ్ళి తిరిగి తీసుకురావడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ మహేష్, ఫార్మసిస్ట్ ప్రియ, ఏఎన్ఎం సరిత, ఉపాధ్యాయులు సత్యానందం విద్యార్థులు పాల్గొన్నారు.



# స్వచ్ఛ భారత్‌లో మెట్‌పల్లి మున్సిపల్ ముందంజలో ఉంచాలి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



రాష్ట్రం లో స్వచ్ఛభారత్ లో మెట్ పల్లి మున్సిపల్ మొదటి స్థానంలో ఉంచేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ టీ .మోహన్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛత ర్యాంక్, ప్రజల అభిప్రాయము, స్వచ్ఛత లింకు ద్వారా తెలుసుకోవటానికి వార్డు ఆఫీసర్లకు మున్సిపల్ సిబ్బందికి తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని తెలిపారు. అలాగే పారిశుధ్యం ,పరిశుభ్రత, స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ అన్నారు. పురపాలిక ద్వారా అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైందని, ప్రజలందరూ మెట్పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుద్ధ్య పనులను ఫీడ్ బ్యాక్ కోసం మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియ చేయాలని కోరారు. 19వ వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవలాల్ జయంతి ఉత్సవాలు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన సంత్ సేవలాల్ మహారాజ్ 286 వ జయంతి కార్యక్రమం మెట్పల్లి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవం అయిన సంత్ సేవలాల్ మహారాజ్ భోగ్, భండారు,నైవేద్యం సమర్పించి,బంజారాల మహిళలచే కళా,నాట్యాలు నిర్వహించారు. సేవలాల్ మహారాజ్ పశు సంపద పెంచాలని,పశు బలి ఇవ్వదని,జీవ హింస చేయరాదు అని,మద్యపానానికి దూరం ఉండాలని ఆనాడు మహారాజ్ బోధించారు. స్పెషల్ ఆఫీసర్ కిషన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా మంచి నిర్ణయం అని, యువకులు అందరూ చదువుకోవాలని,వారి బోధనలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. మెట్పల్లి తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి,యస్. ఐ రాజు నాయక్, ఉత్సవ కమిటీ చైర్మన్ జరుపుల రవి నాయక్, గౌరవ అధ్యక్షులు రాయల్ నాయక్, టి .జి .యు .యస్



.జిల్లా అధ్యక్షులు సునావత్ రాజు,ప్రధాన కార్యదర్శి జరుపుల గోవింద్,ప్రభాకర్, సునావత్ బీంరాజ్,జరుపుల వసంత,గుగ్లవత్ రమేష్, బిక్య నాయక్,సుధాకర్ నాయక్,గుగ్లవత్ అమృత్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా ప్రచారం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఈనెల 27 న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఉస్మానియా యూనివార్సిటీ బిడ్డ, ప్రొఫెసర్ ప్రసన్న హరికృష్ణకు మద్దతుగా జనహితం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు న్యాయవాది జెడి సుమన్ శనివారం ప్రచారం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, అమ్మక్కపేట, తిమ్మాపూర్, ఇబ్రహీంపట్నం గ్రామాల్లోని పట్టభద్రులను కలిసి కూతురు అభ్యర్థించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు కార్పొరేట్ శక్తులకు సామాన్యునికి మధ్యన జరుగుతున్నాయని అన్నారు. పట్టభద్రులు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ విధాలుగా సరైన అభ్యర్థి అయినా ప్రొఫెసర్ ప్రసన్న హరి కృష్ణకు మొదటి ప్రాధాన్యత ఓటేసి మద్దతుగా నిలవాలన్నారు. ప్రసన్న హరికృష్ణ ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్నప్పటి నుంచి అన్యాయలను ప్రశ్నించే వాడని, లక్షలాది మంది విద్యార్థులకు మార్గదర్శిగా పేద మధ్యతరగతి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించారాని గుర్తు చేసారు. మండలిలో విద్యార్థి, నిరుద్యోగుల గొంతుకగా ప్రసన్న హరికృష్ణ ఉంటడని మిగితా అభ్యర్థులు కేవలం వాళ్ళ రాజకీయ, వ్యాపార ప్రయోజనాల కోసం మాత్రమే ఈ ఎన్నికల్లో నిలబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నేమురి నరేష్, నవ్వోటు రాజేందర్, రఘు, మహిపాల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి కోర్టు ఆవరణలో మార్చి 8న జరిగే నేషనల్ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని మెటుపల్లి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని కోర్టు హాలులో శనివారం పోలీసులు, న్యాయవాదులుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ.. కక్షిదారులు సివిల్ ,క్రిమినల్, భూతగాదా కేసులు, వరకట్నము మెంటెనెన్స్, గృహహింస, చెక్ బౌన్స్, మనీ రికవరీ దావలు, కొట్లాట కేసులలో రాజీ పడే కేసులను రాజీ చేసుకొని కేసుల నుండి విముక్తి పొందగలరని, ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి అరుణ్ కుమార్ ,న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, డీఎస్పీ రాములు, సీఐ నిరంజన్ రెడ్డి,ఎస్ఐ లు కిరణ్ కుమార్, రాజు, న్యాయవాదులు వెంకటస్వామి, వెంకటనర్సయ్య, శంకర్ రెడ్డి ,ఏజిపి హఫీజ్, రాంబాబు, వేణుగోపాల్, గంగాధర్, సుధాకర్ ,వెంకటేష్ ,గోపి, వినయ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ విక్రయాలను నిలిపివేయాలి

**మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

వాతావరణాన్ని కలుషితం చేసే ప్లాస్టిక్ కవర్లు, ప్లేట్లు, గ్లాసులు ఇతరత్రా విక్రయాలను నిలిపి వేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. శనివారం పట్టణంలోని ప్లేట్ల తయారీ, దుకాణ యజమానులకు మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ సమాజంలో నిత్యం ప్లాస్టిక్ వాడకం అధికమవుతుందని తద్వారా వాతావరణం పూర్తిగా కాలుష్యమై ఎక్కడ చూసినా కవర్లు, కుప్పలు కుప్పలుగా కనబడుతున్నాయని నిత్యం ప్రతి వ్యాపారి వేలాది కవర్లను వినియోగదారులకు అమ్ముతున్నారని అన్నారు. రోడ్లు డ్రైనేజీలు ఖాళీ స్థలాలలో విపరీతంగా గుట్టలుగా ప్లాస్టిక్ నిల్వలు పేరుకు పోతున్నాయని వీటిని పశువులు సైతం మేయడంతో జీర్ణం కాకపోవడంతో అవి అనేక సందర్భాలలో మృత్యువాత పడుతున్నాయన్నారు. హోటల్ వ్యాపారులు పేపర్ గ్లాసులు నిలిపివేయాలని సూచించారు. వివిధ వివాహ ది శుభకార్యాలలో పేపర్ ప్లేట్లు గ్లాసులు వేల సంఖ్యలో వినియోగించడంతో అవి మానవాళి మనుగడకు ముప్పుగా మారుతున్నాయి అన్నారు. నిబంధనలు అధిక్రమిస్తే తరచు దాడులు నిర్వహిస్తామని అధిక మొత్తంలో జరిమానాలు విధించడంతోపాటు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు.

ఈ సమావేశంలోసానిటరీ ఇన్స్పెక్టర్ క్రాంతికుమార్, మండల కేంద్రంలోని విక్రయిదారులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అబ్దుల్ కాలం ఆజాద్ సేవలు మరువలేనివి

**-కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



భారతరత్న,స్వాతంత్ర్య సమరయోధులు, ప్రథమ విద్యాశాఖ మంత్రి ,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు మోలానా అబుల్ కలాం ఆజాద్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నర్సింగ రావు ఆధ్వర్యంలో శనివారం అబుల్ కలామ్ ఆజాద్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల ఇంచార్జ్, వరంగల్ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కోరుట్ల నియోజకవర్గం ఎన్నికల కోఆర్డినేటర్ భాస వేణు యాదవ్, టిపిసిసి కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ ఎండి అవెజ్ , పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ,మండల అధ్యక్షుడు తిపిరెడ్డి అంజిరెడ్డి, ఏర్రోల్ల హన్మాండ్లు యాదవ్, మార్గం గంగాధర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పెంట ప్రణయ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు విజయ్ పటేల్, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఆకుల లింగారెడ్డి ,అబ్దుల్ షకీల్, బత్తుల భరత్, సురేష్, జెట్టి లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నంలో ఫేర్వెల్ డే హంగామా

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :




ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇబ్రహీంపట్నంలో శనివారం సెకండ్ ఇయర్ విద్యార్థులకు నిర్వహించినటువంటి ఫేర్వెల్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం హాజరై జ్యోతి ప్రజ్వల చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సత్ప్రవర్తనతో కూడిన విద్యను అభ్యసించి విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని, ఈ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఎంతో ఘనమైన కీర్తిని ఈ కళాశాలకు అందించారని, మంచి మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ కళాశాలగా పేరు నిలబెట్టారని కొనియాడారు. మంచి నైపుణ్యత కలిగిన అధ్యాపక బృందం మన కళాశాలలో ఉందని, మంచి ప్రశాంతమైన వాతావరణంతో కళాశాల ప్రాంగణం ఉందని తెలిపారు. పూర్వ విద్యార్థులాగానే ఈ బ్యాచ్ విద్యార్థులు కూడా సమయాన్ని సక్రమంగా సద్వినియోగపరచుకొని మంచి మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొస్తారని ఆశిస్తున్నానని అన్నారు. మన జీవితం మన చేతిలోనే ఉందని తెలియజేస్తూ విద్యార్థుల అందరూ కూడా ఉన్నత స్థితికి ఎదగాలని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డి గెలుపు పట్టభద్రుల జీవితాలకు మలుపు

## మండల పార్టీ విస్తృతసమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపుతోనే పట్టభద్రులకు మేలు జరుగుతుందని మానకొండూర్ శాసనభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో పార్టీ మండల అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యా వంతుడు నరేందర్ రెడ్డి గెలుపు పట్టభద్రుల కు అవసరమన్నారు . ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధ్యాపక వృత్తి చేపట్టి విద్యాసంస్థల అధిపతి వరకు ఎదిగారని సూచించారు. వృత్తిపట్ల నరేందర్ రెడ్డికి ఎంత అంకితభావం ఉందో పట్టభద్రుల సమస్యల పరిష్కరించే విషయం లోనూ అంతే నిబద్ధతను ప్రదర్శిస్తారన్నారు. అందుబాటులో ఉండే నరేందర్ రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఊట్కూరి వెంకట రమణా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్, పసుల వెంకట్, ఎలగందుల ప్రసాద్, చిట్టి ఆనంద రెడ్డి, కడగండ్ల తిరుపతి, అంతగిరి బాల పోచయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## బేటీ బచావో బేటీ పడావో దశాబ్ది ఉత్సవాలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బేటీ బచావో భేటి పడావో దశాబ్ధి ఉత్స వాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అనంతగిరిలో జరిగాయి . ఈ సందర్భంగా బాలికలకు చిత్రలేఖన, ఉపన్యాస, వ్యాసరచన, పలు క్రీడా పోటీలు నిర్వహించారు. చిత్రలేఖన పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరచిన 9వ తరగతి విద్యార్థిని శ్రీవిద్య ను, టీచర్ ఫరీద్ ని ప్రధానోపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ , ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బాలికలు చదువుతో పాటు సహ పాఠ్య కార్యక్రమాల్లో కూడా ముందుండాలని సూచించారు. బాలికలను చదువులో ప్రోత్స హించాలని, అమ్మాయిలు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ గౌస్ తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బియ్యం వితరణ

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండలం రామన్న పల్లె గ్రామానికి చెందిన రాగుల దేవయ్య రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నెల రోజులపాటు కరీంనగర్ సర్కార్ దవాఖానలో చికిత్స పొందుతూ నిన్నటి రోజున మృతి చెందగా,అలాగే ఇందిరమ్మ కాలనీ గ్రామానికి చెందిన అంకం నరసవ్వ నిన్నటి రోజున అనారోగ్యంతో మృతిచెందగా మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య బాధిత రెండు కుటుంబాలను పరామర్శించి క్వింటాల్ బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత పేద కుటుంబాలకు తన వంతు సాయం అందించి అండగా నిలిచిన కోడి అంతయ్యకు గ్రామస్తులు,నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగయ్య,శ్రీనివాస్, మహేష్,గుండి అనిల్,నవీన్, మాజీ ఉపసర్పంచ్ అలవాల సాయి,సత్యనారాయణ,షాదుల్లా భాస్కర్,వేముల కిషన్,మెరుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కళాశాల జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో క్రీడా సాంస్క ృతిక దినోత్స వం , ద్వితీయ సంవత్స రం విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఐ ఈవో మాట్లాడుతూ విద్యార్థినులు కష్ట పడి చదివి వచ్చే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మంచి పేరు తీసుకొనిరావాలని అన్నారు. విద్యార్థినులు చక్కగా చదువుతూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని దాని సాధన దిశగా ప్రయత్నం చేయాలని తెలిపారు. అనంతరం వివిధ క్రీడా, సాంస్క ృతిక పోటీలలో విజయం సాధించిన విజేతలకు బహుమతులు ముఖ్య అతిధుల చేత ప్రధానం చేశారు. విద్యార్థినులు ఆటపాటలతో కార్యక్రమాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మురళీ,సీతారాము,సునీత శ్రీనివాస్,ప్రవీణ్ కుమార్,నవీన్ రెడ్డి, జబీఉల్ల, అఫ్రోజ్ సుల్తానా,సునీత, గంగరాజు,భూపాల్,అనిత తదితరులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండల కేంద్రములో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభమైనట్లు ఫ్యాక్స్ సీఈవో రవీందర్ శనివారం తెలిపారు . మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇల్లంతకుంటలో ప్రారంభమైన కేంద్రములో కందులు విక్రయించడానికి అవకాశం ఉందన్నారు .కందులు పండించిన రైతులు కేంద్రములో విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర 7 వేల 5 వందల 50 రూపాయలు పొందాలన్నారు .విక్రయించే రైతులు పట్టాదారు పాసుపుస్తకం ,బ్యాంక్ ఖాతా ,ఆధార్ కార్డు జిరాక్స్ లతో పాటు వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ తీసుకురావాలని కోరారు . గ్రామాల్లో దళారులకు అమ్మి మోసపోకూడదని సూచించారు . కావున మన సంఘ రైతులు ఇట్టి అవకాశము వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ కార్యదర్శి హరనాథ్ తెలిపారు .

## ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించాలి

వీర్నపల్లి ప్రభాత వార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా శనివారం రోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వీర్నపల్లి మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ వీర్నపల్లి మండల శాఖ అధ్యక్షులు మలోత్ లక్పత్ నాయక్ మాట్లాడుతూ ఈ నేల 27 వ తేది గురువారం రోజు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులైన చిన్న మైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య ను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు తెరాస పార్టీ అభ్యర్థిని పెట్టడానికే భయపడిందని, అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ప్రజా సేవకు దూరంగా ఉండే వ్యక్తి అని, నరేందర్ రెడ్డి విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన విద్యార్థులు కూడా నేడు ఓటు వేయడానికి సిద్ధంగా లేరని అన్నారు. కరోనా కష్టకాలంలో కూడా విద్యార్థులను ముక్కు పిండి మరి విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయించాడని ఆరోపించారు బిజెపి అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి ప్రజాసేవలో అనునిత్యం పరితపించే నాయకుడని, స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేకమందికి అండగా నిలిచారని, ప్రశ్నించే గొంతుకను తప్పకుండా గెలిపించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండలం ప్రధాన కార్యదర్శి పిట్ల నాగరాజు,భట్టు పిర్యా నాయక్,బానోత్ శ్రీనివాస్ నాయక్ బోడ వెంకట్ యాదవ్,మానాల రజినీకాంత్,భానోత్ రాజు నాయక్, బానోత్ తిరుపతి నాయక్,బాజిరెడ్డి రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పారిశుద్ధ్య కార్మికురాలు కూతురు వివాహానికి చేయూత

### -మాజీ ఎంపిపి రమణారెడ్డి పదివేల నగదు సాయం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పారిశుద్ధ్య కార్మికురాలు మంద బాలలక్ష్మి కూతురు మంద అనూష వివాహానికి మాజీ ఎంపీపీ ఊట్కూరి రమణా రెడ్డి 10 వేల రూపాయల నగదు సాయం చేశారు . మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా చీర మరియు పది వేల రూపాయలు నగదు శనివారం అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని సాయం అందించామన్నారు .ఈ కార్యక్రమంలో నాయకులు మంద రాములు, లింగయ్య, కడగండ్ల తిరుపతి,రాజయ్య, శ్రీనివాస్, శంకర్, చంద్రయ్య, సుమన్, మహేష్,కిష్టస్వామి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కాలువ సమస్యను పరిష్కరించాలని రైతుల వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

రంగనాయక సాగర్ నుండి కాలువ ద్వారా వచ్చే నీటి సమస్యను పరిష్కరించాలని పెద్దలింగాపూర్ రైతులు శనివారం కోరారు .మండలములోని బోటిమీదిపల్లి వరకు కాలువ నిర్మాణం పూర్తయిన ఆ కాలువ నుండి దాచారం వైపు చిన్న గండి ఏర్పాటు చేయడముతో సాగునీరు చిన్న లింగాపూర్ , నరసింహులపల్లి ప్రాంత రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. కానీ పెద్ద లింగాపూర్ వైపు కిలోమీటరు వరకు కూడా ఇంతవరకు నీరు రాక రైతులు వేసిన పంటలు ఎండి పోయే అవకాశం ఉందని అన్నారు . ఇప్పటికైనా కాలువ ద్వారా వచ్చే నీరు పరిసర గ్రామాల పంట పొలాలకు ఉపయోగ పడేలా అధికారులు ,ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని పెద్దలింగాపూర్ గ్రామ రైతులు కోరుతున్నారు .

## మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలి

తంగళ్ళపల్లి,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు నరేందర్ రెడ్డి కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింగం గౌడ్,నాయకులు పూర్మని రామ్ లింగారెడ్డి,మోర రాజు,పెద్దూరు తిరుపతి,మచ్చ శ్రీనివాస్,సుద్దాల కర్ణాకర్,సామల గణేష్,రెడ్డి పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సహకరించాలి

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి ప్రభాతవార్త:**

కొద్ది రోజుల్లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం యువకులు, విద్యార్థులు, పట్టభద్రులు సహకరించాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ధర్మపురి మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో శనివారం ఉదయం పలువురు క్రికెట్ క్రీడాకారులతోపాటు, వాకింగ్ కోసం మైదానంకు వచ్చిన యువకులను కలిసి వారితో కాసేపు మాట్లాడారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ మద్దతిస్తున్న నరేందర్ రెడ్డి గెలుపు కోసం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి సహకరించాలని ఆయన కోరారు. అనంతరం మండలంలోని నేరెళ్ల గ్రామంలో గల అరబిందో ప్రైవేట్ పాఠశాలను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనభట్ల దినేష్,



చీపిరిశెట్టి రాజేష్, ఆశెట్టి శ్రీనివాస్, గాజు సాగర్, సుముక్, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు అరవింద్ ధర్మపురి**

**కోరుట్ల, ప్రభాతవార్త:**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుకు కార్యకర్తలు, నాయకులు కలిసిట్టుగా కృషి చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. శనివారం పట్టణంలోని కావేరి గార్డెన్లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డితో కలిసి ఎంపీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతుల పసుపు బోర్డు కలను నిజం చేసిన ఘనత బీజేపీకి దక్కుతుందన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో పసుపు రైతు కుటుంబాలకు చెందిన గ్రాడ్యుయేట్ల ఓట్లు బీజేపీకి పడడం ఖాయమన్నారు. రైతాంగాన్ని మోసం చేసిన కాంగ్రెస్ కు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, కులగణన సర్వే ఓ బూటకమని, రాష్ట్ర జనాభాకు సర్వేకు ఎలాంటి పొంతన లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తుందని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, మహిళలకు రూ.2500 ఫించన్ ఏమైందని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి మాటల గారడీతో ప్రజలను తప్పు దోవ పట్టిస్తు, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థుల్ని గెలిపించాలని కోరుతున్నా బిజెపి అభ్యర్థులు గెలవడం ఖాయం అన్నారు. ప్రధాని మోడీ హిందూ రాష్ట్ర స్థాపనే లక్ష్యంగా పని చేస్తున్నారని, బీజేపీలో చేరేందుకు త్వరలోనే ద్వారాలు తెరుస్తామని పేర్కొన్నారు. బీజేపీతోనే పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, జిల్లా, రాష్ట్ర నాయకులు సత్యనారాయణరావు, నవీన్, నరేంద్రరెడ్డి, శ్రీనివాస్, భూమయ్య, మోహన్, డాక్టర్ రఘు, శ్రావణి, రాజేష్, నరేష్, సాయిచంద్, వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకు శ్రమించాలి

**- పెద్దాపూర్ గురుకులంలో విద్యార్థులతో కలెక్టర్ బస**

**-గురుకులంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం పాటుపడాలని, విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యసాధనకు కటోరంగ శ్రమించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. మెట్ పల్లి మండలం లోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం రాత్రి ఆకస్మికంగా సందర్శించి, విద్యార్థులతో కలిసి భోజనం చేసి, గురుకుల పాఠశాలలో నిద్రించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ.. కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చని, తద్వారా పెద్ద ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు బోధించిన పాఠాలను కలెక్టర్ శ్రద్ధగా విని, విద్యార్థుల పనితీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. దీంతోపాటు నిద్రించే సమయంలో విద్యార్థులతోనూ మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ ను కలెక్టర్ పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న భోజన, వసతి సదుపాయాలు, విద్యా బోధన, రోజువారీ దినచర్య, మెనూ తదితర వివరాలను పాఠశాల ప్రిన్సిపాల్ మాదవిలతను అడిగి తెలుసుకున్నారు. స్టడీ అవర్స్ కొనసాగుతున్న గదులను, స్టోర్ రూమ్ లను సందర్శించి విద్యార్థులతో కలెక్టర్ కలెక్టర్ మాట్లాడారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను, కిచెన్, డైనింగ్ హాల్ తదితర వాటిని సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పర్యవేక్షించారు. స్టోర్ రూమ్ లో నిలువ ఉంచిన సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గురుకులాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గురుకులంలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని పేర్కొన్నారు. భోజనం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని శుచి, శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వంటకు నాణ్యమైన సరుకులను వాడాలని, పిల్లల భోజనం విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు . ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి భయపడకుండా తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి, ఎం ఈ ఓ చంద్రశేఖర్, గురుకుల పాటశాల సిబ్బంది ఉన్నారు.





## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ**

**మంథనిరూరల్ప్రభాతవార్త:**



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను బాలికలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ బాలికల మంథని మండలం కూచి రాజు పల్లి గ్రామంలోని మైనారిటీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలికల గురుకులంలో డార్మెంటరీ, క్లాస్ రూమ్, పారిశుధ్య నిర్వహణ, భోజన హాల్, వంట గది, వంట సామాగ్రి భద్ర పర్చే ప్రదేశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. పిల్లలతో మాట్లాడి హాస్టల్లో అందిస్తున్న భోజనం నాణ్యత, పారిశుధ్య నిర్వహణ , విద్య బోధన వంటి వివరాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ మైనారిటీ బాలికల గురుకులంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. బాలికలకు ప్రభుత్వం నిర్దేశించిన కామన్ మెన్యూ ను తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 10వ తరగతి, పరీక్షల దృష్ట్యా స్టడీ అవర్స్ నిర్వహించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జ్ అధికారి బిసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, భాగ్య లక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

సైబర్ నేరాల పట్ల ప్రజలందర ప్రభుత్వంగా ఉండాలని జిల్లా ఎస్పీ అ ఖిల్ మహాజన్ శనివారం ప్రకటనలో తెలిపారు . ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు క్రిప్టో బిట్ కాయిన్ ఫ్రాడ్, పరమిడ్ , మల్టీ లెవల్ మార్కెటింగ్ ఫ్రాడ్, జంప్డ్ డిపాజిట్ ఫ్రాడ్, నకిలీ విద్యుత్ బిల్లుల మోసాలు, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, రుణ యాప్‌ల మోసాలు, ఆన్లైన్ పే మెంట్స్ అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రేడ్స్ లోన్ యాప్ ల, ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్, నకిలీ సిమ్ కార్డ్స్, లోన్ యాప్స్, అధికారుల పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, నకిలీ వెబ్ సైట్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు .సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 పిర్యాదు చేయాలని తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వారం రోజులో జరిగిన సైబర్ క్రైమ్ కేసులు జరిగాయని తెలిపారు. క్రెడిట్ కార్డు , ఇన్సూరెన్స్, వంటి కేసులు నమోదు జరిగాయని తెలిపారు. ప్రజలందరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. మీ వ్యక్తిగత బ్యాంక్ సమాచార వివరాలను ఇతరులతో పంచుకోకూడదని అన్నారు. సైబర్ నేరాలకు గురి అయినట్లయితే వెంటనే పరిసరాల పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని అన్నారు

## నర్సరీ కార్మికులకు కనీస వేతనాల అమలుకు ఉత్తర్వులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

సింగరేణి వ్యాప్తంగా నర్సరీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాల అమలు కోసం యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసిందని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 2022లో చేసిన 18 రోజుల సమ్మె సందర్భంగా యూనియన్‌లు యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఆ ఒప్పందంలోని డిమాండ్‌లను అమలు చేయాలని, గుర్తింపు సంఘం ఎఐటియుసి కోరిన మేరకు యాజమాన్యం నర్సరీలలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు చట్ట బద్ధమైన హక్కులను అమలు చేసేందుకు తగు ఆదేశాలు జారీ చేసిందని ఆయన వెల్లడిరచారు. గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్‌లు కృషి ఫలితంగా సింగరేణి వ్యాప్తంగా నర్సరీ కార్మికులకు మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాల అమలు, సిఎంపిఎఫ్, బోనస్, బ్యాంకు జీతాలు తదితర హక్కులను అమలు చేస్తారని ఆయన పేర్కొన్నారు. నర్సరీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు ఎఐటియుసి కృషిని గమనించాలని పేర్కొన్నారు.

# యూరియా ను బ్లాక్ లో అమ్ముకుంటున్న డీలర్లపై చర్యలు తీసుకోవాలి....

### సుంకర సంపత్ సిపిఎం జిల్లా కమిటీ .. సభ్యులు డిమాండ్

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

జిల్లాలో ఫర్టిలైజర్ డీలర్లు కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టించి రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ పొటాష్ కొంటేనే యూరియా ఇస్తామని అంటున్న డీలర్లపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్ డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ మండల కేంద్రంలోని పిఎసిఎస్ సొసైటి వద్ద కార్యకర్తలు రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సంపత్ మాట్లాడుతూ గత 20 రోజులుగా జిల్లాలోని ఫర్టిలైజర్ యూరియా డీలర్లు తమ గోదావులలో యూరియాను నిల్వ ఉంచుకొని యూరియా కొరతుందని కంపెనీలు సరిపడా సరఫరా చేయట్లేదని ప్రచారం చేసి ఎక్కువ ధరకు యూరియా అమ్ముతున్నారని అన్నారు దీనిపైన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి విజిలెన్స్ అధికారుల ద్వారా వ్యవసాయ



అధికారులతో యూరియా డీలర్ల గోదాము తనిఖీ చేసి అక్రమంగా నిలువ చేసిన యూరియా బస్తాలను బయటకు తీసి రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు. దుకాణంలో పోటాస్ కొంటేనే యూరియా ఇస్తామని కండిషన్ తో దుకాణదారులు రైతులను నిట్ట నిలువున్న దోచుకుంటున్నారని అన్నారు. పొలాలు వేసి నెల నుంచి నెల 15 రోజులు కావస్తున్న తరుణంలో వారికి అందరూ కలుపు చేసి ఎరువులు చల్లుదామని సమయంలో వ్యాపారవేత్తలు కావాలనే ఎక్కువ ధరకు అమ్ముకోవడానికిఈ విధమైన ప్రచారానికి తెరలేపారని అన్నారు. దీంతో రైతులు ఊర్లోకి యూరియా లోడ్ రాగానే వందలాదిగా సొసైటీల దగ్గర ప్రైవేట్ ఫర్టిలైజర్ దుకాణాల దగ్గర గంటల తరబడి లైన్లో కట్టి యూరియాతోపాటు అవసరం లేకున్నా ఇతర రసాయన మందులను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోకుంటే రైతులందరితో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ మాతంగి శంకర్ కమిటీ సభ్యులు చిలుకూరి బాలయ్య,మాధన వీరయ్య ,కాల్వ సురేష్, కసాడి పవన్,వి కుమార్, మాతంగి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు...

# నరేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

### మన్నెంపల్లి మాజీ సర్పంచ్ మేడి అంజయ్య.

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామ కూడళ్లలో గోడ ప్రతులు అంటించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలపర్చిన నరేందర్ రెడ్డి గారిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యలు,ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి కృషి చేస్తారని కోరారు. హైదరాబాద్ లో ఉన్న కార్పొరేట్ విద్య సంస్థలకు ధీటుగా కరీంనగర్ లో అనేక విద్యా సంస్థలను నెలకొల్పి కార్పొరేట్ విద్యను మనకు అందుబాటులో ఉంచిన విద్యావేత్త నరేందర్ రెడ్డి అని తెలిపారు. బీజేపీ,బీ ఆర్ ఎస్ వాళ్ళు చెప్పే అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు తూముల శ్రీనివాస్ నాయీ, ఇందిరానగర్ గ్రామశాఖ అధ్యక్షులు చక్రం అంజన్న,సుదగోని శ్రీనివాస్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసం సందర్భంగా అన్ని సౌకర్యాలు కల్పించాలి

కలెక్టర్ పమేలా సత్పతి కరీంనగర్,ప్రభాతవార్త:

వచ్చే నెల 2 నుండి రంజాన్ మాసం ప్రారంభమవుతున్న దృశ్య జిల్లాలోని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సంబంధిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులతో కలెక్టర్ శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష నిర్వహించారు. ముస్లిములు సామూహిక నమాజ్ చేసే ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మసీదులో టెంట్లు ఏర్పాటు, తాగునీరు తదితర



మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ సూచించారు. మసీదుల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, దోమల సమస్య రాకుండా ఫాగింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణకు ఒక నోడల్ అధికారిని నియమించాలని మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలని, వీధిలైట్లు మరమ్మతులు ఉన్నచోట కొత్తవి అమర్చాలని మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ సూచించారు. ప్రార్థన ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఎలక్ట్రిసిటీ అధికారులను ఆదేశించారు. నగరంలో రద్దీ ఎక్కువగా ఉండే చోట ఉన్న ప్రార్థనా మందిరాల వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ఏసీపీకి సూచించారు. మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి మాట్లాడుతూ అన్ని మసీదులు, ఈద్గాల వద్ద పారిశుధ్యం నిర్వహణకు జవాన్లను నియమిస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో తాత్కాలిక స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేస్తే మున్సిపల్ అనుమతి తీసుకోవాలని కోరారు. తద్వారా అక్కడ సౌకర్యాలు కల్పించేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మహేశ్వర్, మున్సిపల్, ట్రాఫిక్, పోలీస్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వహించాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాతవార్త:

ఎలక్షన్ కమిషన్ నియమావళికి అనుగుణంగా ప్రిసైడింగ్ అధికారులు విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పరిషత్ ఆడిటోరియంలో శనివారం ప్రిసైడింగ్ అధికారులకు రెండో దఫా శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి పోలింగ్ స్టేషన్ సీసీ కామెరా పర్యవేక్షణలో ఉంటుందని తెలిపారు. కెమెరా పనితీరుని పిఓలు పరిశీలించాలని అన్నారు. పొరపాట్లకు ఆస్కారం లేకుండా ఎన్నికల విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం అందించిన కరదీపిక లోని మార్గదర్శకాలు పాటించాలన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా ఉన్నతాధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలన్నారు. ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ తేదీన నిర్ణీత ఫారాలను పొరపాటు లేకుండా పూరించాలని, ఫారం 16, పిఓ డైరీ ని జాగ్రత్తగా నింపాలని సూచించారు. ఓటర్ వివరాలను పరిశీలించి గుర్తింపు కార్డుతో సరి చూసుకోవాలన్నారు. ఎన్నికల నిబంధనలపై ప్రతి ప్రిసైడింగ్ అధికారికీ పూర్తి అవగాహన ఉండాలని పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్ లాకింగ్, సీలింగ్ పకడ్బందీగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాస్, డిఆర్డిఓ శ్రీధర్ పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థులతో రిటర్నింగ్ అధికారి సమావేశం

కరీంనగర్,ప్రభాతవార్త:

మెదక్ నిజామాబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానాలకు పోటీలో ఉన్న అభ్యర్థులతో ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఎన్నికలకు సంబంధించిన పలు వివరాలు వెల్లడించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 56 మంది, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు.394 మంది మైక్రో అబ్జర్వర్లు, 335 మంది జోనల్ అధికారులు, 2 వేల 606 మంది పోలింగ్ అధికారులు, 864 మంది ప్రిసైడింగ్ అధికారులు ఈ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు మూడు లక్షల 55 వేల 159 మంది ఉండగా టీచర్స్ ఓటర్లు 27 వేల 88 మంది ఉన్నారని తెలిపారు. అందరికీ పోలింగ్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ జరుగుతోందని అన్నారు.పోలింగ్ నిర్వహిస్తున్న అన్ని జిల్లాలో కలిపి 93 కామన్ పోలింగ్ స్టేషన్లు( టీచర్స్ , గ్రాడ్యుయేట్స్ ), 406 గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్లు, 181 టీచర్స్ పోలింగ్ స్టేషన్లు, మొత్తం 680 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం పోలింగ్ సమయానికి 48 గంటల ముందు సమావేశాలు, ప్రచారం నిలిపివేయాలని అభ్యర్థులకు సూచించారు. సోషల్ మీడియా ప్రచారం, సందేశాలు పంపడం వంటివి 48 గంటల ముందే నిలిపివేయాలన్నారు. అభ్యర్థులు కావలసిన అనుమతుల కోసం వివిధ జిల్లాల్లో ఉన్న అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలని అన్నారు. 100 పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ కి అనుసంధానం చేస్తామని తెలిపారు. అభ్యర్థులు తమకు ఏజెంట్ కావాలనుకుంటే దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీ కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ ఆర్డిఓ మహేశ్వర్ పాల్గొన్నారు.

# మానకొండూర్ మండల బిఎస్పి అధ్యక్షుడు గన్నవరం రమేష్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) అధ్యక్షుడు గన్నవరం రమేష్ ను నియమించినట్లు బి.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి మల్లయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని లలితాపూర్ గ్రామానికి చెందిన గన్నవరం రమేష్ బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కార్యక్రమాలను పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. నా నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నల్లల శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి మంద బాలయ్య నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి తిరుపతి, బీఎస్పీ జిల్లా నాయకులకు గన్నవరం రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతుగా మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నిమిషాని రాజమల్లు, తిమ్మాపూర్, బెజ్జంకి మండలాధ్యక్షులు రఘు, రాజు, నాయకులు నరసయ్య, సదానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ మత్స్యగిరింద్ర స్వామి హుండీ లెక్కింపు

శంకరపట్నం, ప్రభాతవార్త

మండలంలోని కొత్తగట్టు గ్రామంలో శ్రీ మత్స్యగిరింద్ర స్వామి ఆలయంలో ఈనెల 04. 02. 25 నుండి 19. 02. 25 జరిగిన బ్రహ్మోత్సవాల భాగంగా శనివారం హుండీ లెక్కింపు ఈవో సుధాకర్ ఆలయ చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి ధర్మకర్తల ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు చేపట్టగా వచ్చిన ఆదాయం రూపాయలు 13,18,872.00 మిశ్రమ బంగారం 8 గ్రాములు వెండి 290 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పరిశీలకులు సత్యనారాయణ ఆలయ ప్రధానార్చకులు మురళీధర్ ఆచార్యులు శేషాచార్యులు పాల్గొన్నారు

## నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం తడగొండ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం పట్టభద్రుల ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ



ఎమ్మెల్సీ అభ్యర్థి వుట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ గుడి శేఖర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు సింగరి కేశవరెడ్డి, మహ్మద్ హుస్సేన్, దయ్యాల రాజశేఖర్, రఫీ, మండల నరేష్ తదితులు పాల్గొన్నారు.

**-- కోరెం గ్రామంలో...**

బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పట్టభద్రుల దగ్గరికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నెల రమణారెడ్డి, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్, ఏఎంసీ ఛైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, ముదిగంటి సురేందర్ రెడ్డి, సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, నాగుల వంశీ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సైన్స్ కాన్ఫరెన్స్ ల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత

### -- కమిషనర్ సమ్మయ్య

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

సైన్స్ కాన్ఫరెన్స్ లు, సైన్స్ డే వేడుకల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శనివారం హుజూరాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో శనివారం లీడ్ కరికులంలో భాగంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్, సైన్స్ డే వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలచే ప్రాజెక్టులు చేపించడం చాలా గొప్ప విషయమని, తాము చదువుతున్న కాలంలో మూస పద్ధతిలో నేర్చుకున్నామని, కానీ ప్రస్తుతం విద్యార్థులందరూ సృజనాత్మకతతో నేర్చుకుంటున్నారని తెలిపారు. తదనంతరం లీడ్ స్టేట్ అకాడమీ డైరెక్టర్ దినేష్ రెడ్డి, స్లైడ్ ప్రజెంటేషన్ తో తల్లిదండ్రులకు వివరిస్తూ లీడ్ కరికులం అనేది దేశవ్యాప్తంగా అనుసరిస్తున్న కరికులమని, ప్రస్తుత తరం విద్యార్థులకు తగ్గట్టుగా దీనిని ఏర్పాటు చేశామని, మార్కులే ప్రామాణికంగా కాకుండా విద్యార్థులు లర్నింగ్ బై డూయింగ్ మెథడ్ లో నేర్చుకుంటారని అన్నారు. తదనంతరం పాఠశాల కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ విజ్ఞాన్ పాఠశాల విద్యార్థులను ఇన్నోవేటివ్ గా తయారు చేయడానికి ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో ఈ స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ ని రెండుసార్లు నిర్వహిస్తామని, తమ పిల్లలకు సృజనాత్మకత అభివృద్ధి చెందడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో తాము ఎప్పుడు ముందుంటామని అన్నారు. ఈ సందర్భంగా పిల్లలు తయారు చేసిన చార్టులు, మోడల్స్ అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ తిరుపతి యాదవ్, ఫౌండర్ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అకాడమిక్ కో ఆర్డినేటర్ సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఈ నెల 24 న జరిగే జర్నలిస్టుల నిరసనను జయప్రదం చేయండి

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 24 న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని



జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు వెంటనే ఇవ్వాలని, అర్హులైన జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించాలని అన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టాలని అన్నారు. దాడుల నివారణ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జర్నలిస్టులకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని అన్నారు. జిల్లా కేంద్రంలో జర్నలిస్టులకు ఇచ్చిన నివేషణ స్థలాల సమస్యలను వెంటనే పరిష్కరించి అందులో నిర్మాణాల కోసం అనుమతులు ఇవ్వాలని అన్నారు. హుజురాబాద్ లో ఇచ్చిన స్థలాలపై వేసిన కోర్టు కేసును ఉపసంహరింపజేసి ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు అందించాలని అన్నారు. పలు సమస్యలపై చేపట్టే నిరసన కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## ఆస్తి పన్నులలో మొదటి స్థానాన్ని అలాగే కొనసాగించండి

### -- అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:


రాష్ట్రంలో మున్సిపాలిటీల ఆస్తి పన్నులలో రాష్ట్ర స్థాయిలో మొదటి వరుస సాధించి, నిలకడగా మొదటి స్థానాన్ని ఉంచాలని, దీనికి తోడ్పడుతున్న మున్సిపాలిటీ కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ ను జమ్మికుంట మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో పన్నుల వసూళ్ళు చేస్తున్న సుపర్ వైజర్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్‌లు, పలువురితో ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 - 25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో ముందు వరుస స్థానాన్ని నిలకడ ఉంచుతున్నారని ఆయన అన్నారు. జమ్మికుంట మున్సిపాలిటీలో ఇంకా పన్నులు చెల్లించేవారు ఉన్నారని, ఈనెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నుల వసూళ్ల చేయాలని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ అన్నారు. మార్చి నెల చివరి వరకు వంద శాతం వసులు చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ పనులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. జమ్మికుంట, హుజూరాబాద్ రోడ్డులో సర్వంగా సుందరమైన పుల మొక్కలను నాటాలని ఆయన ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో గ్రాంట్ విడుదల అయిన మరుక్షణమే మరిన్ని చేత్త సేకరణ వాహనాలు కొనుగోలు చేద్దామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి. రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్, ఏఈ నరేష్, టిపిఎస్ ప్రదీప్, జెఏఓ రాజశేఖర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, మహేష్ హెచ్ఎ, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు పలువురు పాల్గొన్నారు. జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజీ లను అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. కుల గణన సేవ కేంద్రంను రోజు ఎన్ని దరఖాస్తూలు వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు.



## పేద బిడ్డ వివాహానికి ఆర్థిక సహాయం అందజేసిన కావేరి సీడ్స్ ఆర్గనైజర్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం కోర్కల్ (జంగంపల్లి) గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మహమ్మద్ రిజ్వాన వివాహం ఈనెల 23 న జరుగుతున్నందున ఆ వివాహానికి అదే గ్రామానికి చెందిన కొంతమంది దాతల ఆర్థిక సహకారం అందజేస్తున్నారు. ఈ విషయాన్ని అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డి పల్లి ద్వారా తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన కావేరి సీడ్స్ ఆర్గనైజర్ అంబాల కిరణ్ తన వంతుగా శనివారం ఐదు వేల రూపాయలను రిజ్వాన తండ్రి లేనందున తల్లి అలీమాకు అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో నిరుపేద కుటుంబాలకు మా కావేరి సీడ్స్ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గోనెల సమ్మన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు ఫాబొద్దిన్, అంబాల సదానందం, సంగి రాజు, పూదరి సాయి, అమృత, అంజి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఉప్పల్ రైల్వే స్టేషన్ లో కరీంనగర్ తిరుపతి రైలును ఆపాలి

### -- కేంద్ర మంత్రి బండి సంజయ్ ని కోరిన బిజెపి నాయకులు

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల బిజెపి నాయకులు కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసి ఉప్పల్ రైల్వే స్టేషన్‌లో కరీంనగర్ - తిరుపతి రైలును ఆపాలని, సౌలభ్యం కోసం ప్రయాణీకులకు ప్రయాణ సమయాన్ని తగ్గించాలని ఆయనను కోరారు. రైల్వే అధికారులతో ఈ విషయాన్ని తాను చర్చిస్తానని మంత్రి వారికి హామీ ఇచ్చారు. భూపాలపల్లి, పరకాల, కమలాపూర్



ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు రైలు ప్రయాణం చేస్తుంటారు. అయితే ప్రస్తుతం కరీంనగర్ - తిరుపతి రైలు ఉప్పల్ స్టేషన్‌లో ఆగకపోవడంతో ప్రయాణికులు ఇతర స్టేషన్లకు వెళ్లి రైలు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది ప్రయాణికులకు అసౌకర్యంగా మారుతోంది. బిజెపి మండల ప్రెసిడెంట్ ర్యాకం శ్రీనివాస్ నేతృత్వంలో బిజెపి నాయకులు మంత్రికి వివరించారు. పెరిగిన ప్రయాణ సమయం ఖర్చులు, ఉప్పల్ రైల్వే స్టేషన్ వద్ద రైలును ఆపడం ప్రయాణీకులకు ప్రయోజనం చేకూరుస్తుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అధికారుల దగ్గరికి ఈ విషయాన్ని తాను తీసుకువెళ్తానని, ఉప్పల్ స్టేషన్‌లో రైలును ఆపే అవకాశాన్ని అన్వేషిస్తానని మంత్రి బండి సంజయ్ ప్రతినిధి బృందానికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన నాయకులలో బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్, సీనియర్ నాయకులు తోట సురేష్, భూపతి, ప్రవీణ్, వేముల శ్రీనివాస్, రఘు లు కలిసి విజ్ఞప్తి చేశారు.

## యూరియా కొరత సృష్టిస్తున్న షాపుల యజమానులు...

### -- చల్లూరు లో యూరియా కోసం బారులు తీరిన రైతులు

వీణవంక, ప్రభాత వార్త:

రైతు శ్రేయస్సు కోసం దేశానికే రైతన్న వెన్నెముకని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు ఆచరణలో మాత్రం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నారని చెప్పడంలో సందేహం లేదు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొన్న ఎరువుల వ్యాపారులు అధిక లాభాల కి యూరియా ను కృత్రిమ కొరత సృష్టించడం ద్వారా ప్రస్తుత పంట అవసరానికి యూరియా కోసం శనివారం చల్లూరు లో రైతులు బారులు తీరిన పద్ధతి గత సమైక్యాంధ్ర పాలనను గుర్తు చేసే విధంగా ఉందని బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి విమర్శించారు. ఎరువుల దుకాణాల నిల్వలను తనిఖీ చేసి రైతులకు అందుబాటులో ఉంచాల్సిన వ్యవసాయ అధికారులు నెల నెల మామూళ్లు దండుకుని పట్టించుకోవడం లేదని, ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు యూరియాను అందుబాటులోకి తేవాలని రైతులు కొమురయ్య, రాజయ్య, చంద్రా రెడ్డి తో పాటు డిమాండ్ చేశారు.

# ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా పని ఒత్తిళ్లను అధిగమించవచ్చు

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**
**-సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి పోలీసులు విధి నిర్వహణలో భాగంగా ఎన్నో పని ఒత్తిళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని, క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా విధులు నిర్వహించడం ద్వారా ఈ ఒత్తిళ్లను అధిగమించవచ్చని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. రామగుండం కమిషనరేట్ స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి అధికారులకు, సిబ్బందికి కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ దర్బార్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సిపి ఎం.శ్రీనివాస్ హాజరై స్పెషల్ పార్టీ, క్యూఆర్‌టి సిబ్బందితో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది అందించిన వినతుల్లో సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామని అన్నారు. ఎలాంటి సమస్య ఉన్న పోలీస్ దర్బార్‌లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్‌కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చని అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్ల చాలా ప్రమాదకరమని, కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్ల తట్టుకోలేక క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలతో కుటుంబం రోడ్డున పడుతుందని, ముఖ్యంగా క్షణికావేశంలో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు కుటుంబం గురించి ఆలోచించాలని సూచించారు. సిబ్బంది క్రమశిక్షణతో డ్యూటీలను నిర్వర్తించి రామగుండం కమిషనరేట్‌కి, తెలంగాణ పోలీస్‌కు మంచిపేరు తీసుకురావాలన్నారు. బయట డ్యూటీస్‌కి వెళ్ళినప్పుడు ఇబ్బందులు ఉంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచి ప్రవర్తనతో విధులు నిర్వర్తించినప్పుడు అధికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బంది చేయాల్సిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేశారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్టకి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, ఎఆర్ ఎసిపి ప్రతాప్, ఆర్ఐలు దామోదర్, శ్రీనివాస్, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.





---

# పెద్దపల్లి వార్త

## డైరెక్టర్‌కు ఘన సన్మానం

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఇటీవల సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎల్వి.సూర్యనారాయణ మొదటిసారిగా శనివారం ఆర్జీ 1 ఏరియాకు వచ్చారు. ఈ సందర్భంగా జీఎం కార్యాలయంలో సింగరేణి 2డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్యనారాయణకు జీఎం డి.లలిత్ కుమార్ పూలబొకే అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. సింగరేణిలోనే కీలకమైన డైరెక్టర్ (ఆపరేషన్స్)గా పదవీ భాధ్యతలు చేపట్టడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు బైద్య, గోపాల్ సింగ్, కిరణ్ బాబు, చంద్రశేఖర్, సాయి ప్రసాద్, చిలక శ్రీనివాస్, రమేష్, ఆంజనేయ ప్రసాద్, శివ నారాయణ, కుమార స్వామి, భాస్కర్, హనుమంత రావు తదితరులున్నారు.

---

# ప్రజలంతా ప్రజా ప్రభుత్వానికి అండగా ఉండండి

**-పట్టభద్రుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డి కి ఓటేయాలి**
**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త: తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల పట్టభదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుల్తానాబాద్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలం లోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఆయా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, దున్న పోతుల రాజయ్య, ఉట్ల రమ, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.



---

## సింగరేణి సిఅండ్ఎండితో సమావేశమైన అధికారుల సంఘం

గోదావరిఖని, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సిఅండ్ఎండి ఎన్.బలరాంతో అధికారుల సంఘం నాయకులు శనివారం సమావేశమయ్యారు. అధికారుల వేతనాల్లో భాగమైన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ పే (పిఆర్‌పి) 202223 సంవత్సరపు మొత్తాన్ని వెంటనే చెల్లించాలని సిఅండ్ఎండికి విజ్ఞప్తి చేశారు. కోల్ ఇండియాలో గత సంవత్సరం జూన్ నెలలోనే చెల్లించగా, సింగరేణి అధికారులకు ఇప్పటివరకు చెల్లించక పోవటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఇ8 ఇంటర్వ్యూలు పూర్తి చేయాలని, అధికారుల సమస్యల పరిష్కారానికి పెండింగ్ సమస్యల పట్ల ఇఇ సెల్ త్వరితగతంగా స్పందించేలా ఆదేశించాలని సిఅండ్ఎండిని కోరారు. ఈ సమావేశంలో ఇడి కోల్ మూవ్‌మెంట్ ఎండి.సుబానీ, సెంట్రల్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మిపతి గౌడ్, సెంట్రల్ జనరల్ సెక్రటరీ పెద్ది నర్సింహులు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనుగోటి శ్రీనివాస్, అన్ని ఏరియాల ప్రెసిడెంట్స్, సెక్రెటరీ, వైస్ ప్రెసిడెంట్స్, జాయింట్ సెక్రెటరీస్, ట్రెజరర్స్, కో అప్షన్ మెంబర్స్ పాల్గొన్నారు.

---

# అంబేద్కర్ విగ్రహం కూల్చివేత దుర్మార్గం

**-అదనపు కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్, ఇన్చార్జి కమిషనర్ అరుణశ్రీ పై చర్యలు తీసుకోండి**
**-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఫిర్యాదు**

గోదావరిఖని ,ప్రభాతవార్త:



పట్టణంలో 25 సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బ్రాండీ షాపుల యజమానుల మెప్పుకోసం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేశారని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణకు ఫిర్యాదు చేశారు, శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఎంపీ గడ్డ వంశీకృష్ణ ను కలిసి వినతి పత్రం అందజేశారు, దళిత బహుజన వర్గాలకు స్ఫూర్తినిచ్చే బిఆర్ అంబేద్కర్ విగ్రహం 25 సంవత్సరాల క్రితం ఆనాడు ఆంధ్ర ప్రదేశ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో తొలి విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందని దశాబ్దాల కాలం ఇక్కడ అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలతో పాటు ఇతర స్ఫూర్తినిచ్చే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎంపీ కి వివరించారు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత బ్రాండీ షాపుల నిర్వాహకులు తమ వ్యాపారాల కోసం అంబేద్కర్ విగ్రహం వెనుక వైపు వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారని, వాటికి అడ్డు ఉన్నదన్న కారణంగా పెద్దపెల్లి అదనపు జిల్లా కలెక్టర్ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఇంచార్జ్ కమిషనర్, అరుణ శ్రీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కుట్రపూరితంగా కూల్చివేశారని ఎంపీ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు, కూల్చివేసిన స్థలములో కానీ కూరగాయల మార్కెట్లో కానీ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాలని లేఖలో కోరారు అదేవిధంగా మాజీ కేంద్రమంత్రి, పార్లమెంట్ ఉప నాయకులు, కాకా,జీ వెంకటస్వామి ఆర్థిక సహకారంతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని కూడా కూల్చివేసేందుకు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కుట్ర చేస్తున్నారని లేఖలో పేర్కొన్నారు, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల విగ్రహం యధావిధిగా ఉంచి విగ్రహం చుట్టూ రోడ్డు వెడల్పు చేయించి సుందరీకరణ చేయించాలని చేయాలని విజ్ఞప్తి చేశారు, పెద్దపెల్లి గడ్డం వంశీకృష్ణ కలిసిన వారిలో, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్, కాంపల్లి సతీష్, రాష్ట్ర నాయకులు మంతెన లింగయ్య, ఐరగురాల కిష్టయ్య, గద్దల శశిభూషణ్, బూడిద మహేందర్ తదితరులున్నారు,

---

## టిజి సెట్ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి**

గోదావరిఖని, ప్రభాతవార్త: నేడు జరిగే టిజి సెట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశామని గోదావరిఖని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ ఈ.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో నేడు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే టిజి సెట్ పరీక్షకు 528 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, పరీక్షకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, అందులో ఉన్న పరీక్ష కేంద్రానికి గంట ముందే చేరుకోవాలని అన్నారు. పరీక్ష రాసేందుకు హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, బాల్ పాయింట్ పెన్ లాంటివి వెంట తీసుకొని రావాలని, పరీక్ష ప్రారంభమయ్యే ముందు బబ్లింగ్ విషయంలో కొన్ని సూచనలు ఇవ్వబడతాయని ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

---

## మొక్కజొన్న పంట పరిశీలించిన మండల ఏవో

టేకులపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: శుక్రవారం సాయంత్రం గాలి వాన ప్రభావం కారణంగా బేతంపూడి, దాసుతండ, సింగ్యా తండా, మద్దిరాలతండ, బద్దుతండ, కుంటల్ల ,చుక్కలబోడు గ్రామాలలో మొక్కజొన్న పంట పడిపోవడం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం 205 ఎకరాల్లో పంట పడిపోయినట్లు పరిశీలించి వ్యవసాయ శాఖకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఏ ఓ అన్నపూర్ణ, ఏ ఈ ఓ శ్రావణి , రైతులు పాల్గొన్నారు

# పట్టభద్రుల సమస్యలను తీర్చే సత్త కాంగ్రెస్ కు ఉంది

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టభద్రుల సమస్యలను తీర్చే సత్త కాంగ్రెస్ సర్కారుకు ఉందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులతో ఆయన ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి ఊట్కూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేయాలని కోరుతూ మాట్లాడారు రాష్ట్ర ముఖ్యమంత్రి పట్టబదుల సమస్యలను తీర్చాలని ఉద్దేశంతోనే జాబ్ క్యాలెండర్ ను రూపొందించాలని గుర్తు చేశారు ప్రభుత్వం క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షులు



నిజానపురం చందు మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ నాయకులు పెరుమండ్ల గంగయ్య గౌడ్ కొట్టే అశోక్ ముద్దసాని రంగన్న గుర్రం రమేష్ గౌడ్ పురం రాజేశం పలువురు నాయకులు పాల్గొన్నారు

# విద్యార్థులు నిరంతర కృషి చేస్తేనే ఫలితం ఉంటుంది

### సామాజికవేత్త సామల కిరణ్

**చొప్పదండి ప్రభాతవార్త,** పట్టణంలోనిశ్రీ చైతన్య కళాశాల విద్యార్థుల వీడ్కోలు సమావేశం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా హాజరు అయినా కవి సామాజికవేత్త సామల కిరణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండే క్రమ శిక్షణతో విద్య నేర్చుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ అమిరి రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ దేశార్థిక అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమని దేశం లో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం లో విద్యార్థులే కీలకమని, అందుకే తమకు ఉన్న వనరులను విద్యార్థులు సద్నియోగ పర్చ్కో వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్క



ృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపాల్ గుండెటి వెంకటరమణ,డైరెక్టర్స్ పంతగాని అనిల్ కుమార్, వెంగళ హరిప్రసాద్,అధ్యాపక బృందం స్వప్న, జగన్, కృపాకర్, రాజేశం, మోనిక,రేఖ, అనూష,సతీష్మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గురుకులంలో వీడ్కోలు వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త



చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల కళాశాల గురుకులంలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ స్వాతి మాట్లాడుతూ విద్యార్థులు తమ సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు ముందస్తు ప్రణాళికతో చదివితే మంచి మార్కులను సంపాదించవచ్చని తెలిపారు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గుర్తింపును తీసుకురావాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్క ృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో గురుకుల వైస్ ప్రిన్సిపల్ పద్మజ గురుకుల సిబ్బంది పాల్గొన్నారు

# వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలి..

*జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు.*



**ఏటూరునాగారం రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రొయ్యూరును అకస్మికతనికి చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకై, రోజూ వస్తున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వల గదిని, ల్యాబ్ టెక్నీషియన్ రూమును, రిజిస్టర్ లను పరిశీలించారు. అటు తర్వాత సిబ్బందితో మాట్లాడుతూ, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి, ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలనీ, లేనియెడల శాఖ పరమైన కఠిన చర్యలు ఉంటాయని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, స్టాఫ్ నర్స్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

### కాంగ్రెస్ ప్రభుత్వం 56వేల ఉద్యోగాలు ఓ నియామకాలు

### ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుతో పలు సమస్యల పరిష్కారం

### ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేదని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 56000 మందికి ఉద్యోగా నియామకాలు చేసినట్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసంలో శనివారం గ్రాడ్యుయేట్ ఎన్నికల సంద ర్భంగా నిరుద్యో యువతతో ప్రచార సమావేశంలో పాల్గొన్నారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి గారుఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ...గత ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమై అధికారం కోల్పో యిందని అన్నారుతెలంగాణ సాధననే నీళ్ల నిధులు నియామకాలు కానీ గత ప్రభుత్వం వీటిలో విఫలం కావడంతో కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారు అని అన్నారు...ఈ ప్రభుత్వం ఆ పొరపాటు చేస్తే మాకు కూడా అదే రిజల్ట్ ఉంటుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 56,000 ఉద్యోగులు కల్పించింది అని అన్నారు..త్వరలో మెగా డీఎస్సీ గ్రూప్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేస్తుంది అని అన్నారు.గత ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరాశతో ఉన్న మన లైబ్రరీలో నిరుద్యోగులు నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తదుపరి ఉద్యోగాలు పొందిన విషయం మీకు తెల్సిందేఎమ్మెల్సీ ఎన్నికలలో ఉన్న అభ్యర్థులలో కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి నరేందర్ రెడ్డి మెరుగైన అభ్యర్థి అని అన్నారు...విద్యావంతుడు విద్యావేత్త నరేందర్ రెడ్డి ఇతర పార్టీల అభ్యర్థులను పోల్చండి రియల్ ఎస్టేట్ వ్యాపారులను కాదు విద్య వంతుడు నరేందర్ రెడ్డి గారిని గెలిపించండిమీ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాను లైబ్రరీ భవనం మరియు మద్యాన భోజనం మరియు మోలిక సదుపాయాల కల్పనలు కృషి చేస్తా



# చొప్పదండి వార్త



# మల్లికార్జున్ రెడ్డికి అవార్డు ప్రదానం చేసిన కేంద్ర మంత్రి

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రేవెల్లె గ్రామానికి చెందిన ఉత్తమ జాతీయ రైతు మవురం మల్లికార్జున్ రెడ్డికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ అవార్డును ప్రధానం చేశారు ఈ మేరకు శనివారం ఢిల్లీలోనిర్వహించిన సమావేశంలో ఫెల్లో ఫార్మర్ అవార్డును అందజేశారు ఈ అవార్డును ఐసిఏఆర్ భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ పూసలో తీసుకున్నారు భారతదేశం మొత్తంలో వ్యవసాయ రంగంలో అత్యుత్తమ సేవలందించిన ఆరుగురు మంది రైతులకు ఈ అవార్డును అందజేయగా వారిలో రేవెల్ల గ్రామానికి చెందిన మా మావురం మల్లికార్జున్ రెడ్డి ఒకరు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక చేయడం వల్ల ఆనందంగా ఉందని అన్నారు ప్రకృతి వ్యవసాయం సమగ్ర వ్యవసాయ విధానాన్ని తోటి రైతులకు అవగాహన పెంచినందుకు ఈ అవార్డు రావడం ఆనందదాయకంగా ఉందన్నారు ఈ సందర్భంగా కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్ అనే అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను అడిగి స్వయంగా తెలుసుకున్నారు ఈ సందర్భంగా మండలంలోని పలువురు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు

# రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో తహశీల్దార్ విచారణ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ పాఠశాలలో మండల తహసిల్దార్ పి నవీన్ కుమార్ విచారణ చేపట్టారు గత రెండు రోజుల కిందట సైనిక్ స్కూల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులు పదో తరగతి విద్యార్థులను చితకబాదిన సంఘటన వెలుగులోకి రావడంతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు మండల తహసిల్దార్ శనివారం సైనిక్ స్కూల్ ను సందర్శించి విచారణ చేపట్టారు 10వ తరగతి విద్యార్థులను ఇంటర్మీడియట్ విద్యార్థులను వేరువేరుగా విచారణ జరిపారు ఉపాధ్యాయులతో మాట్లాడారు అనంతరం స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు సంబంధిత నివేదికను జిల్లా కలెక్టర్కు నివేదిస్తామని తహసీల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై గొల్లపల్లి అనూష మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ త్రిపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# పలు రూరల్ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

*జగిత్యాల రూరల్ ప్రభాత వార్త*

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలలో ఆదివారం రోజున ఉదయం 8.30 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు 11 కె వి సోమనపల్లి విద్యుత్ ఫీడర్ లో చెట్ల కొమ్మలు తొలగించే కారణంగా సంగంపల్లి సోమనపల్లి హబ్సిపూర్ గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును కావున వినియోగదారులు సహకరించగలరు అని బి సుందర్ ఎ ఎ ఈ ఓ పి పొలస కోరారు

## మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించండి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- పాఠశాలలు, కళాశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం**

వేములవాడ, ప్రభాతవార్త.



పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కోరారు. వేములవాడ పట్టణంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డితో కలిసి పట్టణ పరిధిలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యా సంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డీఎస్సీ జరిగిందని, మళ్లీ గత పదేళ్లుగా డీఎస్సీ వేయలేదని, మళ్లీ కాంగ్రెస్ వచ్చాక డీఎస్సీ వేశామని తెలిపారు. పదేళ్లలో 55వేల ఉద్యోగాలు ఇవ్వలేదని, కానీ కాంగ్రెస్ వచ్చాక పది నెలల్లో 55వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో పడవు పడ్డ ప్రాజెక్టులను నేడు ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. మూలవాగులో, గుడి చెరువులో మురికి నీరు కలవకుండా సుమారు 9కోట్ల పై చిలుకు నిధులతో ప్రత్యేక ప్రణాళికతో గుడి చెరువులో మూలవాగులో మురికి నీరు కలవకుండా కాలువల నిర్మాణం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ఈ ఎన్నిక 42 అసెంబ్లీ నియోజక వర్గాలలో జరుగుతున్న ఎన్నికని, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వడం జరుగుతుందని, ప్రజా ప్రభుత్వంలో ఐటిఐలను ఎటిసిలుగా మార్చడం జరిగిందని, రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్శిటీ, స్కిల్‌యూనివర్శిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకు వచ్చామని, గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణ మాఫీ, 500లకు గ్యాస్ సిలిండర్‌ను చేశామని అన్నారు. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి పట్టభద్రులు, ఉపాధ్యాయులు వారి సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత ఓటు కాంగ్రెస్ అభ్యర్థికి నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

# వేములవాడ వార్త

## మున్సిపల్ కమిషనర్‌కు ముస్లిం కమిటీ వినతి

వేములవాడ, ప్రభాతవార్త.



మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని వేములవాడ మున్సిపల్ పరిధిలోని అన్ని మసీదుల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ అన్వేష్‌కు పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మహ్మద్ అక్రం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి రంజాన్ మాసం సందర్భంగా మున్సిపల్ తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారని ముస్లిం కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామే మసీద్ అధ్యక్షుడు నవాబ్ ఖాన్, మసీద్ అధ్యక్షుడు షేక్ ఇమామ్, సర్వర్ పాషా, మహమ్మద్ బషీర్, ముస్లిం కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ రజాక్, సయ్యద్ ఉమర్, కోశాధికారి ముషాహిద్, మొహమ్మద్ నత్తార్, మత పెద్దలు తదితరులున్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-నాంపల్లిలోని నిర్మల ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలనీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపల్లిలోని నిర్మలా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో నిర్వహించిన స్పోర్ట్స్ డే సెలబ్రేషన్ లో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై స్పోర్ట్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు..వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు ఎదురైన దృఢంగా ఉంటారని పేర్కొన్నారు.. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం శరీరక దృఢత్వం లభిస్తుందన్నారు... ఆనాడు చదువుకుందాం అంటే సౌకర్యాలు లేని సందర్భంలో ఇప్పుడు సకల సౌకర్యాలు ఉన్నాయని చక్కగా చదువు లో రాణించి తల్లిదండ్రులు మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండాలని అన్నారు..విద్యావలన జీవితంలో మంచిని స్వీకరించి చెడును వదిలేయన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలోని సృజనాత్మను వెలికి తీసి వారిని ఆయా రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. పాఠశాలలో పేద విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి సారధ్యంలో విద్యావ్యవస్థల పెను మార్పులు తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు... ప్రజా ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్నారని రానున్న ఒలంపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుం దన్నారు... విద్యార్థులు విద్యార్థులు చదు వుతోపాటు క్రీడలకు రాణించాలని పిలుపునిచ్చారు.

## ఏర్పాట్లను పరిశీలించి ఈవో

వేములవాడ, ప్రభాతవార్త.



ఈ నెల 25 నుంచి 27 వరకు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీ కేదారేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాట్లు చేస్తున్న సౌకర్యాలను ఆలయ ఈవో కె.వినోద్ ఉద్యోగులతో కలిసి శనివారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి లోటు లేకుండా ఏర్పాట్లు ఉండాలని అధికారులకు సూచించారు. వీరి వెంట ఏఈ రాంకిషన్ రావు, పర్యవేక్షకులు వెంకట ప్రసాద్ రావు, సీనియర్ అసిస్టెంట్ రాజేశ్వర్ రావు ఉన్నారు.

## జాతీయ విద్యా దినోత్సవం

చందుర్తి: ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో మొట్ట మొదటి భారత విద్యాశాఖ మంత్రిగా సేవలందించిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను శనివారంఘనంగా నిర్వహించారు, ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముకేశ్ మాట్లాడుతూ ఒక భారతీయ రాజకీయవేత్త, రచయిత, భారత స్వాతంత్ర్య ఉద్యమ కార్యకర్త. భారత జాతీయ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు , భారతదేశం స్వాతంత్రం పొందిన తరువాత, ఆయన భారత ప్రభుత్వంలో మొదటి విద్యా మంత్రి అయ్యారన్నారు,ఆయన సాధారణంగా మౌలానా ఆజాద్ అని గుర్తుంచుకుంటారు మౌలానా అనే పదం ఖిమా గురువుఖి అనే గౌరవార్థక అర్థం ఆయన ఆజాద్ అంటే స్వేచ్ఛను తన కలం పేరుగా స్వీకరించారు భారతదేశంలో విద్యా పునాదిని స్థాపించడంలో ఆయన చేసిన కృషిని భారతదేశం అంతటా జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం ద్వారా గుర్తించారు, యువకుడిగా, ఆజాద్ ఉర్దూలో కవిత్వం తత్వశాస్త్రంపై గ్రంథాలు రచించాడు. జర్నలిస్ట్‌గా తన రచనల ద్వారా, బ్రిటిష్ రాజులను విమర్శించే రచనలు మరియు భారత జాతీయవాద కారణాలను సమర్థించడం ద్వారా అతను ప్రాముఖ్యతను సంతరించుకున్నాడు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల ప ద్మకోరెపు శ్రీనివాస్ న్యాతరి నాగమణి చింతల హరిష్మా యాస నవ్య ఎగోళం మాదవిలు పాల్గొన్నారు.



## గుడుంబా తయారు చేసిన, అమ్మిన కఠిన చర్యలు

**- ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్**

**- కొనరావుపేట మండలంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు**

కొనరావుపేట, ప్రభాతవార్త.

గుడుంబా తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ హెచ్చరించారు. ఎల్లారెడ్డిపేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ కొనరావుపేట మండలంలోని బావుసాయిపేట గ్రామపంచాయతీ పరిధిలోని రామన్నపల్లెలో శనివారం ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దాడులు చేపట్టారు. సిరిసిల్ల డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్ఐ శైల, ఇతర సిబ్బంది సర్దార్ అలీ, రాజు, మల్లేష్, కిషోర్ కుమార్, యోగి వర్మ, శంకర్, సుమన్, రాకేష్ ఈ దాడుల్లో పాల్గొన్నారు. ఈ దాడుల్లో సుమారు 1000 కేజీల బెల్లంను స్వాధీనం చేసుకొని, బత్తుల లచ్చయ్య అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసిన, రవాణా చేసిన, అమ్మిన, గుడుంబా తయారీకి కావాల్సిన ముడి సరుకులను విక్రయించిన వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు.



## పచ్చీస్ ప్రబారీ సమావేశానికి తరలిన బిజెపి శ్రేణులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కొండ సత్యలక్ష్మి గార్డెన్స్‌లో శనివారం చేపట్టిన పచ్చీస్ ప్రబారీ కార్యక్రమానికి కొనరావుపేట బిజెపి శ్రేణులు శనివారం తరలి వెళ్లారు. బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ ఆధ్వర్యంలో మండలంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ సమావేశానికి తరలారు. ముందుగా బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్‌కర్ బాలాజీ ఈ పచ్చీస్ ప్రబారీ సమావేశంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొంటున్నారని తెలిపారు. పట్ట భద్రుల, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన బిజెపితోనే సాధ్యమని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. తరలి వెళ్లిన వారిలో బిజెపి, బిజెవైఎం నాయకులు, కార్యకర్తలున్నారు.



# ఎమ్మెల్సీగా ప్రసన్న హరికృష్ణను గెలిపించండి

**- గోపా జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్**

మంథని ప్రభాతవార్త:




పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రసన్న హరికృష్ణ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కరీంనగర్ ఉమ్మడి జిల్లా గౌడ అఫీషియల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (గోపా) అధ్యక్షుడు అమరగాని నరసయ్య గౌడ్ కోరారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా. ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ అసిస్టెంటు ప్రొఫెసర్ గా వివిధ స్థాయిలో భోదన చేసిన అనుభవం ఉన్నటువంటి వ్యక్తి, నిరుద్యోగ యూవతీ యువకులకు ఉద్యోగరంగాలలో స్థిరపడటానికి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయుటకు వారిని విజ్ఞాన వంతులను చేయుటకు వివిధ మార్గాలలో కృషి చేశారన్నారు. ఉచిత కోచింగ్ సెంటర్ల ద్వారా విద్యాభోధనతో పాటు, ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ చేశారని, స్వయంగా పరిశోధ నాత్మకమైనటువంటి పుస్తకాలను రచించి ప్రచురించినారని, పేద విద్యార్థినులను గుర్తించి వారికి విద్యాపరంగా ఆర్థిక సహాయం చేసారని. కరోన సమయంలో కరీంనగర్ మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లి, తండ్రులను కోల్పోయి . అనాథలైన ఇద్దరు బాలికలకు తన వంతుగా సహాయంగా సన్నిహిత మిత్రుల ద్వారా విరాళాలు సేకరించి రూ. 3 లక్షల పై చిలుకు ఆర్థిక సహాయం అందించినారని బడుగు బలహీన వర్గాల నుండి మేధావిగా ఎదిగినటువంటి బీసీ గౌడ ముద్దుబిడ్డ డా.ప్రసన్న హరిక్రిష్ణ గౌడ్ కు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల, నిరుద్యోగుల, పట్టభద్రుల సమస్యల పట్ల అవగాహన కలిగి ఉన్నాడని, డా.పులి ప్రస్నన్న హరిక్రిష్ణ ఆశయాలను సిద్ధాంతాలు, సేవ గుణములనులన్నింటిని పరిగణలోనికి తీసుకుని చట్ట సభలలో మాట్లాడే విషయ పరిజ్ఞానం, భాషపై పట్టు కలిగి ధైర్యమున్న వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రులు ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ సమావేశంలో గోపా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోశాధికారి పరకాల మురళి గౌడ్, కార్యదర్శులు దూలం అంజయ్య గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, పెద్దపల్లి జిల్లా కన్వీనర్ కుక్కేస దేవేంద్ర గౌడ్‌లు పాల్గొన్నారు.

# ఈ నెల 24న లక్కారంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- కేవలం రూ.220 రూపాయలకే కంటి ఆపరేషన్**

**- లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, కేశవ రెడ్డి**

**- ఉచిత కంటి వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరణ**

ముత్తారం, ప్రభాతవార్త:



ఈ నెల 24న ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీ భవనం వద్ద లయన్ ్స క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవ రెడ్డి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని సెంటినరీకాలనీ లయన్స్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మొలుమూరి శ్రీనివాస్, అబ్బు కేశవ రెడ్డి తెలిపారు. శనివారం ఉచిత కంటి వైద్య శిబిరానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంటి చూపులో లోపాలున్న వారికి వైద్యులచే పరీక్షలు చేయించి వారిలో కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి, ఆపరేషన్ అవసరమైన వారిని వెంటనే రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని తెలిపారు. ఉచితంగా బస్సు సౌకర్యం కల్పిస్తూ కరీంనగర్‌కు తీసుకెళ్లి ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించడం జరుగుతుందని, భోజనం, వసతి, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేయడం జరుగు తుందని తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఈ ఆపరేషన్‌కు 15 నుంచి 20వేల రూపాయల వరకు ఖర్చవుతుందని, పేదవారికి సహాయం చేయాలన్న సంకల్పంతో లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో కేవలం రూ.220లకే ఆపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ముత్తారం మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆపరేషన్ కోసం వచ్చే వారు తమ వెంట ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, మొబైల్ ఫోన్, బ్లాంకెట్ తెచ్చుకోవాలని, అదేవిధంగా రక్త పరీక్షల నిమిత్తం మరో 220 రూపాయలు కూడా తెచ్చుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు అబ్బు కేశవ రెడ్డి 9849885837, గంట వెంకట రమణా రెడ్డి 9849655990లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి, క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణా రెడ్డి, మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి, ఉపాధ్యక్షులు కదార కళాధర్ రెడ్డి, శ్రీధర్, గ్రామ కార్యదర్శి దిలీప్, క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, తాళ్లపల్లి చంద్రమౌళి, మద శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శ

మంథనిరూరల్ ప్రభాతవార్త:



అద్దె ఇంట్లో ఉంటూ ఆఖరి మజిలీకి అష్టకష్టాలు పడే పేదోడికి ముక్తి ఆశ్రమం భరోసా ఇస్తోంది. అద్దె ఇంట్లో ఉంటున్న కుటుంబంలో ఎవరైనా చనిపోతే అంతిమ కార్యక్రమం ఆ అద్దె ఇంట్లో నిర్వహించేందుకు ఇంటి యజమానులు అడ్డుకుంటుంటం సమాజంలో జరుగుతూనే ఉన్నాయి. ఒకరు చనిపోతే గౌరవించాల్సిన పరిస్థితులు ఉన్నా కట్టుబాట్లు, ఆచారాల పేరుతో పేదోడిని ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలుఉన్నాయి. నియోజకవర్గంలో ఎంతో మంది పేదలు తమ కుటుంబసభ్యుడు చనిపోతే అద్దె ఇంట్లో ఉంటలేక చివరకు పార్థివ దేహాన్ని రోడ్డుపైనే ఉంచిన సందర్భాలు అనేక ఉన్నాయి. పేదోడి ఆఖరి మజిలీకి కుటుంబసభ్యులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని పుట్ట లింగమ్మ చారిటబుల్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని బస్ డిపో సమీపంలో ముక్తి ఆశ్రమం నిర్మించారు. అద్దె ఇంట్లో ఉంటూ ఎవరైన చనిపోతే వారి అంతిమ సంస్కారాలతో పాటు కర్మకాండ పూర్తి చేసుకునే వరకు ఈ ముక్తి ఆశ్రమంలో ఉండి చేసుకునే విధంగా సదుపాయాలు కల్పించారు. ఈ మేరకు గోదావరిఖని పట్టణానికి చెందిన ఇజ్జగిరి కిష్టయ్య ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. ఈ క్రమంలో ఇటీవల కిష్టయ్య మరణించగ అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ముక్తి ఆశ్రమంలో వారి అంతిమ కార్యక్రమాలు చేసుకుంటున్నారు. శనివారం ఆ కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ముక్తి ఆశ్రమం మీలాంటి పేదోళ్ల కోసమే ఏర్పాటు చేశామని, పేదోడి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే ఆలోచనతో ముక్తి ఆశ్రమ నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు.

## రాజన్నను దర్శించుకున్న బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వ

వేములవాడ ప్రభాతవార్త:



వేములవాడ రాజరాజేశ్వరి స్వామి వారిని శనివారం బిగ్ బాస్ ఫేమ్ గంగవ్వ మై విలేజ్ షో టీం సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి కూడా చెల్లించుకుని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు వేదొక్త ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అంద జేశారు. మహాశివరాత్రి జాతరకు సంబంధించి షూటింగ్ నిమిత్తం వేములవాడకు వచ్చి నట్లు ఆమె తెలిపారు.

# మంథని వార్త

## నేషనల్ స్కూల్ గేమ్స్‌లో కృష్ణవేణి విద్యార్థి ప్రతిభ

మంథని ప్రభాతవార్త:



68వ నేషనల్ స్కూల్ గేమ్స్ లో పాల్గొన్న మంథని పట్టణంలో నీ కృష్ణవేణి విద్యార్థి ఎండి సిరాజ్ హుస్సేన్ అత్యంత ప్రతిభ కనబరిచారు. మహారాష్ట్రలోని ఔరంగాబాద్ లోజరిగిన అండర్ 17 విభాగంలో పాల్గొన్న కృష్ణవేణీ హై స్కూల్ మంథని విద్యార్థి ఎండీ సీరాజుస్సేన్ అత్యంత ప్రతిభ కనబరచడంతో శనివారం ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జీఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్,యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొ న్నారు.

## అంతర్జాతీయ ఉపన్యాస పోటీల్లో మేరీ మీడియా ట్రిక్స్ విద్యార్థి ప్రతిభ

మంథని ప్రభాతవార్త:



అంతర్జాతీయ ఉపన్యాస పోటీల్లో మంథని మండలం సూరయ్య పల్లి గ్రామంలోనీ మేరీ మీడియా ట్రిక్స్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థి ఇందారపు సాత్విక్ అత్యంత ప్రతిభ కనబరిచి పలువురి ప్రశంసలు అందుకున్నారు. గాంధీ సొసైటీ అమెరికా, ఇండియాలో నేషనల్ యూత్ ప్రాజెక్టు వారు నిర్వహించిన గాంధీ వీడియో స్పీచ్లో ప్రత్యేక బహుమతి అందుకున్నారు. ఈ పోటీలో ప్రత్యేక బహుమతితో పాటు రూ.10 వేల తో ప్రశంసా పత్రము అందుకున్నారు. అంతర్జాతీయ ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని పాఠశాల యాజమాన్యము తో పాటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులలోని ప్రతిభను గుర్తించి వారిని ఇటువంటి పోటీలలో పాల్గొనడానికి ప్రోత్స హించడంలో మేరీ మీడియట్రిక్స్ పాఠశాల యాజమాన్యం ఎల్లప్పుడూ ముందడుగు వేస్తుందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను సవరించాలి

మంథనిరూరల్ ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ను సవరించాలని సీఐటీయూ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శనివారం కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్మిక కర్షకులపై ప్రభా వం అనే అంశంపై మంథని మునిసిపాలిటీ ఆవరణంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో కార్మిక కర్షకులకు తీవ్రమైన అన్యాయం చేసిందని అన్నారు. కార్మికుల కనీసవేతనాల ఊసే లేదని రైతులకు కనీసం మద్దతు ధర చట్టం గురించి ప్రస్తావించలేదని వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేయాలనే డిమాండ్ ను పక్కన పెట్టి కార్మిక రంగాన్ని వ్యవసాయ రంగాన్ని వ్యవసాయ కూలీల బతుకులను కూని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపెల్లి తిరుపతి,సీఐటీయూ నాయకులు రాజు, రైతు సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్, నాయకులు మంథని కిష్టయ్య, మల్లేష్, చందు,గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎలక్షన్ ప్రచారంలో ఆడ్లూరి లక్ష్మణ్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున బుగ్గారం మండల కేంద్రంలో పట్టభద్రులు పార్టీ నాయకులు కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సంద ర్భంగా బుగ్గారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనం దుకు అనందగా ఉందని,గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హయంలో నిరుద్యోగుల గురించి పాలకులు పట్టించుకోలేదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సుమారు 50 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేయడం జరిగిందని,గత ప్రభుత్వ హయంలో బుగ్గారం మండలానికి చెందిన ఎమ్మార్వో, ఎంపిడిఓ కార్యాలయాలను మండలకేంద్రంలో కాకుండా బయట నిర్మాణం చేయడానికి ప్రయత్నించడం జరిగిందనీ,కానీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాలను మండలకేంద్రంలో నిర్మాణం చేయడం జరిగిందని,2 లక్షల రుణాలు మాఫీ కానీ వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని వారికి కూడా పూర్తి స్థాయిలో రుణాలు మాఫీ చేస్తామని,బోనస్ రానీ వారికి కూడా బోనస్ డబ్బులు అందేలా చర్యలు తీసుకుం టామని, పట్టభద్రులు నరేందర్ రెడ్డి గారి సిరియల్ నెంబరు 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ధర్మపురి వార్త



## ఎంపీ వంశీకృష్ణను సత్కరించిన మండల ప్రధాన కార్యదర్శి

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి శనివారం రోజున చింతలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మరియు ధర్మారం మండలం ప్రధాన కార్యదర్శి నారా లక్ష్మణ్, ఇంటికి వచ్చిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణను శాలువాతో సత్కరించి చింతలపల్లి గ్రామ సమస్యలు తెలియజేయడము జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నారా మహేందర్, కత్తెర్ల రమేష్, కొమ్ము మల్లేష్, కత్తెర్ల సందీప్, కనుకుంట్ల మల్లయ్యని లింగయ్య, చింతకుంట చిన్న గట్టయ్య, కందుకూరి శ్రీకాంత్,బోనాల జనార్ధన్, వేల్పుల రాకేష్, గూళ్ళ లింగయ్య,తమ్మని వేణి రామన్న, కొమ్ము రాజయ్య, బొగ్గుల అరవింద్, పాల్గొనడం జరిగింది.

## డయాబెటిక్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి ధర్మారం లయన్స్ క్లబ్ చేయూత

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం ధర్మపురి శనివారం ఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షులు లయన్స్ క్లబ్ తలమక్కి రవీందర్ శెట్టి, ఆధ్వర్యంలో డయాబెటిక్ వ్యాధితో బాధపడు తున్న నిరుపేద కుటుంబానికి చెందిన చిన్నారికి ఆర్థిక సాయం అందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారి తండ్రి మంచానికే పరిమితమై, తల్లి పూలు అమ్ముతూ జీవనోపాధి పొందుతూ వైద్యానికి సరిపడా డబ్బులు లేక బాధపడుతున్న చిన్నారి ఇనుగుర్తి హరిణి కి అంబర్ పేట గ్రామానికి చెందిన తెలంగాణ ఆర్యవైశ్య కుటుంబాల అధ్యక్షుడు సముద్రాల రమేష్ గుప్తా ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, కేంద్ర రవాణా పర్యాటక సాంస్క ృతిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రాజ్యసభ ఆర్యవైశ్య ప్రముఖులు రాయలసీమ సింహం శ్రీమతి టీజీ రాజ్యలక్ష్మి వెంకటేష్ గుప్తా, వివాహ మహోత్సవ సందర్భంగా బియ్యం అందజేయగా, ధర్మారం కి చెందిన వ్యాపారి ఎలగందుల అశోక్, నూనె అందజేశారు, మరియు అడ్వకేట్ లింగారెడ్డి డ్రెస్ లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆర్ సి తన్నీరు రాజేందర్ ,జెడ్ సి కామిని శ్రీనివాస్,డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఎల్లారెడ్డి, పి జెడ్ సి లింగారెడ్డి,సెక్రటరీ ముజాహిద్,విపి1ఇప్ప మల్లేష్,ట్రెజరర్ కట్ట రమేష్,విపి 3 నాడెం శ్రీనివాస్,సభ్యులు చంద్రయ్య,రవి,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిజీ వెంకటేష్ రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్సవ వేడుకలు

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని రాజారాంపల్లి కూడలి లో కేంద్ర రవాణా పర్యాటక సాంస్క ృతిక శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ రాజ్యసభ సభ్యులు, ఆర్యవైశ్యుల ఆరాధ్యుడు టీజీ వెంకటేష్ రాజ్యలక్ష్మి వివాహ వార్షికోత్స వ సందర్భంగా తెలంగాణ ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా వివాహ వార్షికోత్స వ వేడుకలు నిర్వహించారు, ఆర్య వైశ్యులు టిడిపి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు, సందర్భంగా వారు మాట్లాడుతూ పెనుగొండ వాసవి మాత ఆత్మార్పణ దినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాసవి మాతకి పట్టు వస్త్రాలు సమర్పించడంలో టీజీ వెంకటేష్ పాత్ర అమోఘం అని సందర్భంగా ఆర్యవైశ్యులు కొనియాడారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాయించు సదాశివ్ గుప్తా, అక్కినపల్లి రవి కిరణ్, సత్యనారాయణ, సంతోష్, రేణిగుంట సతీష్, అజయ్, ముత్యం శ్రీను, కాసం విజయ్, లక్ష్మణ్, ఇరుకుల సంతోష్, గుప్తాలు తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుటుంబానికి రూ 10 వేలు ఆర్థిక సాయం

ధర్మపురి ప్రభాతవార్త:



ధర్మపురి మండలం ,నేరెళ్ల గ్రామానికి చెందిన గంజాయిల శంకర్ అనారోగ్యంతో కొద్దిరోజుల క్రితం మరణించగా మృతుడి కుటుంబానికి నేతకాని పరిరక్షణ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంజాయిల చంద్రకాంత్ రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించారు. శంకర్ కుటుంబ సభ్యులు ఆర్థికంగా నిరుపేదలు కావడంతో వారికి కొంత సాయం అందించాలని పూణేలో వ్యాపారం చేస్తున్న నక్కల పేట గ్రామానికి చెందిన చంద్రకాంత్ భావించాడు. దాంతో వారి మిత్రులకు రూ. 10 వేలు పంపించి మృతుని కుటుంబానికి అందించాలని కోరగా వారు శనివారం వారి ఇంటికి అందించారు.

## స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావుకు తప్పిన ప్రమాదం

కోరుట్ల టౌన్ ప్రభాత వార్త :



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న యాదగిరి శేఖర్ రావు కు తృటిలో ప్రమాదం తప్పింది. నిజామా బాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్య క్రమం ముగించుకుని కరీంనగర్‌కు వెళుతుండగా కోరుట్ల వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారుకు లారీ ఎదురుగా ఢీ కొనడంతో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయ్యింది. ఈ ప్రమాదంలో ఆయన కాలుకు తీవ్ర గాయమైంది. ప్రస్తుతం నా ఆరోగ్యం నిలకడగా ఉందని మద్దతుదారులు, అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శేఖర్ రావు అన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా ప్రజాసేవపై తనకున్న నిబద్ధతను కొనసాగిస్తానని, మీ అందరి ఆశీస్సులు నా పై బలంగా ఉండడం వలన నాకు ఏమి కాలేదని యాదగిరి శేఖర్ రావు తెలిపారు.

## అక్రమ ఇసుక నిలువ డంపులను పట్టుకొని సీజ్ చేసిన మైనింగ్ ఏడి జయసింగ్

భీమారం, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండల పరిధిలోని వరద కాలువ వెంబడి తనిఖీలు చేపట్టారు. మన్నెగూడెం శివారులోని వరద కాలువ ప్రక్కన అందాదగా 40, 45 ట్రిప్పుల ఇసుక నిల్వలను గుర్తించి, ఇసుక నిల్వ ఎవరు చేశారో తెలియడం లేకపోవడంతో ఎంక్వయిరీ చేస్తున్నామని, అంతవరకు ఇసుకను సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇసుక అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ ఆర్ఐ నాగేష్, భీమారం ఆర్ఐ రాజారాం తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ పరీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ పరీక్ష నిర్వహిస్తామని అధ్యక్షుడు కళ్యాణ్ పేర్కొన్నారు . ఫిబ్రవరి 24, 25 తేదీలలో నిర్వహించే టాలెంట్ పరీక్షను విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు .కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ముందుండాలని, సృజనా త్మకత శక్తిని వెలికి తీసేందుకు, భయాన్ని పోగొట్టి త్వరలో జరిగే పబ్లిక్ పరీక్షలకు సిద్ధం చేసేందుకు ఈ టాలెంట్ పరీక్ష ఉపయోగమన్నారు .టాలెంట్ పరీక్ష ఫీజు 30 రూపాయలు ఉంటుందని తెలిపారు టాలెంట్ టెస్ట్ లో పాల్గొనే విద్యార్థులు ఫిబ్రవరి 23 తేదీ లోపు ఎస్ఎఫ్ఐ నాయకుల లేదా సంబంధిత పాఠశాలలో వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోవంశీ, శివ, హరీష్, మహేష్, కిరణ్, సాయి నాయకులు పాల్గొన్నారు .

## వాహనాల తనిఖీ

ఎండపల్లి, ప్రభాతవార్త:



ఎండపల్లి మండలంలో గుల్లకోట జగిత్యాల మార్గంలో ఎక్స్ రోడ్ వద్ద వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో శనివారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహిం చారు. ద్విచక్ర వాహనాలను, ఆపి తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉండేలా చూసుకోవాలని,ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయవద్దని,పరిమితికి మించిన వేగంతో వెళ్లవద్దని ఈ సందర్భంగా వాహన దారులకు ఎస్సై ఉమా సాగర్ సూచించారు, ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది ఆదిల్,రాము,శ్రీనివాస్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు చేయాలి

**-ఎమ్మెల్సీ పోలింగ్ సజావుగా జరిగేలా విధులు నిర్వహించాలి**
**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ఎమ్మెల్సీ ఎన్నికలపై సంబంధిత అధికారులతో సమీక్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సజావుగా జరిగేలా అధికారులు విధులు నిర్వహించాలని, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, అక్కడ సీసీ కెమెరాలు లేదా నిరంతరాయంగా వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా గట్టి నిఘా పెట్టాలని,డబ్బు, మద్యం, ఇతర ఆభరణాలు పరికరాల ద్వారా ఓటర్లను ప్రభావితం చేయకుండా జాగ్రత్త పడాలని, క్షేత్రస్థాయి నుంచి వచ్చే సమాచారంతో ఎప్పటికప్పుడు దాడులు నిర్వహిస్తూ వీటిని నిరోధించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పెద్దపెల్లి జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో రిసెప్షన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రాడ్యుయేట్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లకు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని అన్నారు. జిల్లాలో పోలింగ్ సమయంలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు. 27న అన్ని పోలింగ్ కేంద్రాలలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభం కావాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రాలకు తరలించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, స్ట్రాంగ్ రూములను పరిశీలించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, ఎసిపి కృష్ణ, సిఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి తహశీల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు**

రామగిరి ప్రభాతవార్త:

సబ్బండ వర్గల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యమని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు.పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన ప్రచారం కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని సెంటినరీకాలనీ ఐఎన్టీయుసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు,ఉపాధ్యాయుల సమస్యల పై పూర్తి పరిజ్ఞానంతో ఉన్న ఆల్ఫోర్స్ కళాశాలల కరస్పాండెంట్ అధికారులు, కార్మికులు బారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. గత టీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో డిఎస్సీ, గ్రూప్1 పోస్టులు ఉసేత్తలేదని పేర్కొ న్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన సంవత్సరంలోనే న్యాయ పరమైన చిక్కులను పూర్తి చేస్తు 56వెల ఉద్యోగాల ఖాళీల భర్తీ చేశామన్నారు. ముఖ్యంగా సింగరేణిలో చాల సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న క్లారికల్ ఉద్యోగ అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన రూ.7 లక్షల



కోట్లు అప్పులు అదనంగా వాటికిసంబందించిన సంవత్సరానికి వడ్డీ రూ.67వెల కొట్లు చెల్లింపు చేపడుతు న్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో 50 మంది పైన ఉపాధి హామీ కూలీలు నమోదయి ఉండాలి

**-ఎంపీవోలు గ్రామ కార్యదర్శులతో ఉపాధి హామీ పనులపై సమీక్షలు చేయాలి**
**-మార్చి 10 లోపు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి**
**-జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రతి గ్రామంలో 50 మంది పైన ఉపాధి హామీ కూలీలను పెంపొందించుకొని పనులు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుజిల్లా అధికారులతో ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్‌శనివారం రోజున జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో ఎంపీఓ ఏపీవో లు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా మండల వారీగా ఉపాధి హామీ కూలీల పెంపు సమ్మర్ యాక్షన్ ప్లాన్ , ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పెంపు కోసం ఒక్కొక్క గ్రామంలో 50 మందికి తక్కువ కాకుండా ఉపాధి హామీ కూలీలను పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు. ఈజీఎస్ పనులపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని ఎంపీఓలకు ఆదేశించారు. మార్చి నెల 10 తేదీ వరకు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. వేసవికాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్క గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో త్రాగునీరు అందించే చేతిపంపులు త్రీఫేస్ టూ పేస్ మోటర్లు రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. నర్సరీలు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్ని నర్సరీలలో రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలని అన్నారు. వేసవికాలం నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా నీటి సదుపాయం కల్పించి మొక్కలను సంరక్షించాలని నర్సరీలో ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసినా వాటిని రెన్యువల్ చెయ్యాలని అలాగే జిల్లాలో పెండింగ్ ఉన్న 12 సెల్ టవర్ దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ , రఘు వరుణ్ , డిపిఓ, మధన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

కథలాపూర్, ప్రభాతవార్త:

కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామ శివారులోని ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ బీ.సత్య ప్రసాద్ శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇసుక రీచ్ నుంచి రోజువారీ ఎంత ఇసుకను తరలిస్తున్నారు, ఎవరెవరు తీసుకెళుతున్నారని ఆరా తీశారు. ఇసుక రీచ్ నిర్వహణ పట్ల అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ మార్గ దర్శకులను జిల్లాలో పక్కాగా అమలు అవ్వాలని, ఇందులో ఎలాంటి అవకతవకలకు తావివ్వకూడదని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట కోరుట్ల తహసిల్దార్ కిషన్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**ప్రాణ ప్రతిష్టాపనా**

# మహోత్సవాలలో ఐటీ మంత్రి

మంథనిరూరల్‌ప్రభాతవార్త:



మంథని మండలంలోని శనివారం మైదుపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన మహోత్సవం రచ్చ పల్లి గ్రామంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి ద్వజ శిఖర యంత్ర స్థిర ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో పోచమ్మ వాడ లో శివనాగేంద్ర దేవాలయ ప్రాంగణంలో ఉత్తర బోయలింగం జీర్ణోధారణ పున ప్రతిష్టాపన కార్యక్రమములో పాల్గొన్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అనంతరం మంత్రి శ్రీధర్ బాబుకు ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు.

# అక్రమ నిర్మాణాల కూల్చివేత

**-పోలీస్ బందోబస్తు మధ్య తొలగింపు**

గొల్లపల్లి ప్రభాతవార్త :





ప్రభుత్వ స్థలాలలో అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేదిలేదని తాహసిల్దార్ వరందన్ హెచ్చరించారు. గొల్లపల్లి మండల కేంద్రం లోని రామాలయం గుట్ట వెనుక గల సర్వేనెంబర్ 735 లో ప్రభుత్వ స్థలంలో గత కొంతకాలంగా అక్రమ నిర్మాణాలు పెరిగిపోవడంతో తాహసిల్దార్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు.మండల కేంద్రంలోని రామాలయం వెనుక వైపు స నెం 735, నల్లగుట్ట స నెం 544 లోని ప్రభుత్వ స్థలాలలో గత కొంతకాలంగా రాత్రికి రాత్రే అక్రమ నిర్మాణాలు వెలుస్తుండడంతో అక్రమ నిర్మాణాలపై పలువురు తాసిల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.వివిధ పత్రికలలో కథనాలు సైతం వెలువడటంతో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శుక్రవారం అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు అక్రమ నిర్మాణాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. తాసిల్దారు వరందన్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీ సిబ్బందితో కలిసి ఎక్స్కవేటర్ల సహాయంతో శనివారం రోజు సుమారు ఐదు ఇండ్లు ఐదు పశువులపాకలను కూల్చివేశారు.తమను నిరాశ్రయులను చేయరాదంటూ అధికారులతో పలువురు ప్రాధేయపడ్డారు కాగా ఎవరు అడ్డు వచ్చినా అక్రమ నిర్మాణాల కూల్చేతలు ఆపే ప్రసక్తి లేదని తాసిల్దార్ వరందన్ స్పష్టం చేశారు.కొంతమంది నిర్మాణదారులు స్వతహాగా తొలగిస్తామని తెలిపారు. నిర్మాణాల కోసం తీసుకొచ్చిన ఇసుక, సిమెంటు, బేస్మెంట్ రాయి సామాగ్రిని గ్రామ పంచాయతీల ట్రాక్టర్ల ద్వారా తరలించారు. గొల్లపల్లి శివారులోని సర్వే నెంబర్ 814 లో అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న వారికి గతంలో గ్రామ పంచాయతీ సిబ్బంది నోటీసులు అందజేశారు. సర్వే నెంబర్ 735 , 544 లలో అక్రమ నిర్మాణాలు జరుగుతుండగా వారికి 20 రోజుల క్రితం నోటీసులు అందజేశారు.గొల్లపెల్లి ,వెల్గటూర్ ఎస్సైలు చిర్ర సతీష్, ఉమాసాగర్,ఎం పి ఓ సురేష్ రెడ్డి,ఆ ర్ ఐ లు అనూష, జీవన్ రెవెన్యూ,పోలీస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## మాదిగ హక్కుల దండోరా పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఈనెల 27, 28న నాగార్జునసాగర్ లో నిర్వహించే మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల కుమార్ మాదిగ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ దొడ్డే రాజేంద్ర ప్రసాద్ మాదిగలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు పాత మార్కెట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు రావాల్సిన న్యాయబద్ధమైన వాటా సాధించడానికి దశాబ్దాల సమస్య



అయినా వర్గీకరణ అంశాన్ని పరిష్కరించుకోవడానికి మాదిగ జాతిని సంఘటితం చేసి పోరాటాలు చేయడమే సరైన మార్గమని భావించి 30 ఏళ్ల క్రితమే మాదిగ జాతి అస్తిత్వం, హక్కుల కోసం దండోరా ఉద్యమాలు మరకైన నాయకత్వం పోషించడం జరిగింది. అనంతరం అంశాల పరమైన భేదాభిప్రాయాల కారణంగా నూతన జెండా అజెండాలతో నిర్మాణాత్మక లక్ష్యాలతో 2021 సంవత్సరంలో ఫిబ్రవరి 27న మాదిగ హక్కుల దండోరా సంఘాన్ని స్థాపించుకున్నాం. మాదిగ హక్కుల దండోరా సంఘం ఆవిర్భావం నుండి మాదిగ జాతి పక్షాన నిరంతరం పోరాడుతూ జాతికి రావాల్సిన హక్కుల కోసం పాలకులను ప్రశ్నిస్తూనే ఉద్యమిస్తూ ఉన్నామని అన్నారు. వెనుకబాటుతనం జనాభా దామాషా ప్రకారం మాదిగలకు 11 రిజర్వేషన్ కల్పించాలి, హైదరాబాద్ లో మాదిగ అమరవీరుల స్మారక భవనానికి స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాలని, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో కేటాయించిన అసైన్డ్ భూదాన్ భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి దళితుల్లో ఎక్కువ శాతం జనాభా ఉన్న మాదిగలకు జనాభా ప్రాతిపదికన నిధులు కేటాయించాలని పలు డిమాండ్లు లేవనెత్తారు. వీరికి జమ్మికుంట మినీ లెదర్ పార్క్ సాధన చర్మకార ఉత్పత్తికారుల సంక్షేమ సంఘం వారు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, అంజి, స్వామి, దాసు, మోతే స్వామి, ఇమ్మడి రాజు, కొమురయ్య, శ్రీనివాస్ లింగయ్య, పి. చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోస్ట్ కార్డు ఉద్యమం...

**-- ఉద్యమకారుల పోరాట త్యాగాల ఫలితమే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు**

**-- టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవ రెడ్డి**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు చేసిన పోరాటాలు త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎక్కేటి సంజీవ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ కార్యాలయం వద్ద పోస్ట్ కార్డు ఉద్యమ కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్యమంత్రి కి ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలని 100 పోస్ట్ కార్డులు



పంపారు. ఈ సందర్భంగా టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో ఉద్యమాలకు స్థానం కల్పించి గౌరవించిందని, ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోనే అమలు చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. అలాంటి ఉద్యమ కారులను గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించిందని, ఉద్యమకారులకు ప్రభుత్వంపై నమ్మకం ఉందని వెంటనే హామీలను అమలు చేయాలని కోరారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి, 25 వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం, గుర్తింపు కార్డులు, ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చవలసిన అవసరం ఉన్నదని పోస్టుకార్డు ఉద్యమం ద్వారా గుర్తు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, మండల అధ్యక్షులు రావుల రాజాబాబు, నాయకులు ఆరే రమేష్ రెడ్డి, టఫ్ నాయకులు పెద్ది కుమార్, వీరారెడ్డి, రాజీరు, సమ్మయ్య, రాజేందర్, రాజయ్య, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్, భిక్షపతి, శివ, దిలీప్, సుమన్, అజయ్, శ్రీకాంత్, రాజు, గణేష్, టఫ్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుజురాబాద్ డివిజన్ లో మస్జిద్, ఈద్గా, ఖబ్రాస్తాన్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించండి

**-- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం కలెక్టర్ పమేలా సత్పతిని హుజురాబాద్ డివిజన్ మస్జిద్ అండ్ ఈద్గా, కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కలిసి వచ్చే నెల పవిత్ర రంజాన్ మాసం తేదీ 23. 2025 నుండి ఏప్రిల్ మొదటివారం వరకు రంజాన్ నెల ఉపవాసాలు కొనసాగుతాయి కనుక రంజాన్ ఉపవాసాలు ప్రారంభం అవుతున్నందున హుజురాబాద్ డివిజన్ లో ఉన్న అన్ని మసీదులకు, ఈద్గాలకు, ఖబ్రాస్తాన్ లలో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కోరారు. పరిశుభ్రత చేయుటకు హుజురాబాద్, జమ్మికుంట పట్టణాలతో పాటు ఇల్లందకుంట, కేశవపట్నం, సైదాపూర్, వీణవంక గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మసీదులలోని చుట్టుపక్కలలో పరిశుభ్రత చేయించటం, నీటి సౌకర్యం కల్పించడం, మసీదులలో మున్సిపల్, గ్రామాలలోని మస్జిద్ లలో గ్రామ పంచాయతీల ద్వారా ప్రతిరోజు వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేయించడం, మస్జిద్ ఆవరణలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించటం, ఈద్గా, కబ్రిస్తాన్ లో పెరిగిన పిచ్చి చెట్లను తొలగించడం చేపట్టాలన్నారు. పండుగ రోజు ఈద్గాల వద్ద వాటర్ ట్యాంకర్, పండల్స్, సౌండ్ సిస్టం, కలరింగ్, మసీదుల చుట్టూ తాత్కాలిక లైటింగ్ లాంటి సదుపాయాలు కల్పించేలా మున్సిపల్, గ్రామపంచాయతి అధికారులకు, రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉంటారు కనుక విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సిబ్బందికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. హుజురాబాద్ పట్టణంలో ముస్లిం సోదరులకు ఒకటిన్నర ఎకరాల కబ్రిస్తాన్ స్థలం కేటాయించడం జరిగిందని, దాని హద్దులు సర్వే ల్యాండ్ అధికారులచే సర్వే చేయించి హుజురాబాద్ మస్జిద్ కమిటీ వారికి భూమి ధ్రువీకరణ పత్రాలు అప్పగించాలన్నారు. సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామానికి చెందిన ముస్లిం కబ్రస్తాన్ 8 గుంటల స్థలంలో ఓ వ్యక్తి కబ్రస్థాన్ స్థలాన్ని ఆక్రమించుకోవడంతో కబ్రస్తాన్ లోని సమాధుల వద్ద వెళ్లే దారి లేక ఇబ్బంది పడుతున్నారని కావున ఈ సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.



## రైతుల గోస కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టదా...?

**సాగునీరు, యూరియా కోసం రోడ్డు ఎక్కుతున్న రైతులు..**

**రైతు సమస్యలపై పట్టించుకోని ఎమ్మెల్యే కవ్వంపల్లి..**

**మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..**

మానకొండూర్, ప్రభాతవార్త:

రైతులకు పంటలకు సరిపడే సాగునీరు లేక ఓ పక్క పొలాలు ఎండి పోతున్నాయని, అంతేకాకుండా రైతన్నల కు సరిపడే ఎరువులు యూరియా అందక రైతులు రోడ్డు ఎక్కుతున్న వారి గోస రాష్ట్ర ప్రభుత్వని పట్టదా..? అని మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. శనివారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు శేఖర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ.. మానకొండూరు నియోజకవర్గ గ్రామాలలో రైతులకు యూరియా సరిపోక ఎరువుల దుకాణాల ముందు బస్తాల కోసం గంటల తరబడి క్యూలో నిలబడవలసిన ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మళ్లీ వచ్చిందన్నారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారిని కంటికి రెప్పలా కాపాడుకున్నారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పాలనలో యూరియా కోసం రైతులు రోడ్ ఎక్కిన దాఖలాలు లేవన్నారు. స్థానిక ఎమ్మెల్యే రైతుల సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకే ఓటేసి తప్పు చేశామని ప్రజలు రైతులు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోతున్నారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు పట్ల ఉన్న శ్రద్ధ ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ రైతన్నల సమస్యల పరిష్కారంపై ఎందుకు శ్రద్ధ చూపడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులు బుద్ధి చెప్పాలన్నారు. ప్రభుత్వం తక్షణమే రైతులకు సరిపడే యూరియా, కాలువల మరమ్మత్తులను చేపట్టి పంటకు సరిపడే సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించుకుంటే రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని సూచించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కెసిఆర్ లాంటి గొప్ప నేతను పట్టుకొని ఓ సన్యాసి అంటూ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చినటువంటి గొప్ప నేత అని కనీసం గౌరవం లేకుండా కెసిఆర్ ను ఓ సన్యాసి అని విమర్శిస్తూ మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఆయనే ఓ సన్యాసి అంటూ విమర్శించారు. రేవంత్ రెడ్డి సమైక్యాంధ్రలో చంద్రబాబు నాయుడు బూట్లు, సంక నాకిన నీవు కెసిఆర్ ను విమర్శించే స్థాయి కాదన్నారు. కెసిఆర్ తెలంగాణ సాధన పుణ్యమని రాష్ట్రానికి సీఎం అయిన విషయాన్ని రేవంత్ రెడ్డి మర్చిపోవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ప్రజలను మరోసారి మోసం చేయనుందన్నారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతకు ప్రభుత్వం భయపడి స్థానిక ఎన్నికలను పెట్టడం లేదన్నారు. రైతంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకుంటే మానకొండూరు నియోజకవర్గం నుండే ప్రభుత్వం పై ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రావుల రమేష్, శాతరాజు యాదగిరి, బోడ రాజశేఖర్, పిండి సందీప్, అనిల్, నాయకులు పాల్గొన్నారు.



## మానకొండూర్ మండల బిఎస్పి అధ్యక్షుడు గన్నవరం రమేష్..

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూరు మండల బహుజన్ సమాజ్ పార్టీ (బి.ఎస్.పి) అధ్యక్షుడు గన్నవరం రమేష్ ను నియమించినట్లు బి.ఎస్.పి నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి మల్లయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని లలితాపూర్ గ్రామానికి చెందిన గన్నవరం రమేష్ బీఎస్పీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీ బలోపేతం కోసం చేస్తున్న కార్యక్రమాలను పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. నా నియమకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు నల్లల శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జి మంద బాలయ్య నియోజకవర్గ అధ్యక్షులు మాతంగి తిరుపతి, బీఎస్పీ జిల్లా నాయకులకు గన్నవరం రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం తన వంతుగా మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ నిమిషాని రాజమల్లు, తిమ్మాపూర్, బెజ్జంకి మండలాధ్యక్షులు రఘు, రాజు, నాయకులు నరసయ్య, సదానందం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి..

తిమ్మాపూర్,ప్రభాత వార్త :

మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు అందజేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు మల్లెతుల తిరుపతి,సీనియర్ నాయకులు వేల్పుల గణపతి, సాయిల రజనీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..